epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుక.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
SAMAYAM
సంపుటి: 19 | సంచిక: 79 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 3 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు



- నెలాఖరులో నోటిఫికేషన్ ఛాన్స్
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి


రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియపై అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక ప్రకటన చేశారు. ఈ నెలాఖరు నాటికి మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని.. ఫిబ్రవరి నెలలో ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని వెల్లడించారు. దీనివల్ల స్థానిక సంస్థల్లో ప్రజా పాలన మరింత పటిష్టం కానుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2

## డీజీపీ ఎదుట బర్సే దేవా లొంగుబాటు

- శివధర్ రెడ్డి ముందు మావోయిస్టు ముఖ్య నేత సరెండర్
- మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

.. వివరాలు 2లో





# మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు

## మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

- గోదావరి జలాలతో నిరంతరంగా ప్రవాహం
- మూసీ పరీవాహకంలో నైట్ బజార్‌ల అభివృద్ధి
- నిర్వాసితులకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం
- మూసీ పొడువునా ఎలిటెడ్ కారడార్ల నిర్మాణం
- అంతర్జాతీయ కన్సల్టెంట్లతో ప్రణాళికలు
- డీపీఆర్ సిద్ధం కాగానే ఎమ్మెల్యేలకు వివరణ
- కావాలనే మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- అసెంబ్లీలో మూసీ అభివృద్ధిపై సీ రేవంత్ వివరణ

**హైదరాబాద్, జనవరి 2:** మూసీ పునరుజ్జీవనంతో హైదరాబాద్ ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు, మెరుగైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మూసీ పొడువునా గోదావరి నీటిని పారించి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామన్నారు. నిజాం ఎంతో ముందు చూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో జరగిని చర్చలో సీఎం మాట్లాడారు. గతంలో జలవనరులను కలుషితం చేశారు. కబ్జాలతో

మిగతా 2 లో



2

# యూరియా కొరతపై వాయిదా తీర్మానం

## తిరస్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

చర్చించాల్సిందేనంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్టు



## ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టికెట్లు

.. వివరాలు 2లో



## పుతిన్ ఇంటిపై డ్రోన్ దాడుల నిజమే

- అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా
- ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది.

.. వివరాలు 2లో

# కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే



- రేవంత్ భాష తీరు దారుణం
- కేసీఆర్‌ను ఉరి తీయాలంటారా?
- అలా అయితే రేవంత్‌ను పదిసార్లు ఉరితీయాలి
- హరీష్ రావు బబుల్ షూటర్ మాత్రమే
- మీడియాతో చిట్‌చాట్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయంగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టిన కేసీఆర్‌ను ఉరి తీయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రంగా స్పందించారు. 3

# అన్నదాతలకు నూతన సంవత్సర కానుక

## రాజముద్రతో రైతన్నలకు పట్టాదారు పాసుపుస్తకాలు

- రీసర్వే పూర్తయిన గ్రామాల్లో 22 లక్షల పుస్తకాల పంపిణీ
- జనవరి 9 వరకు కొనసాగనున్న ప్రత్యేక కార్యక్రమం
- ఒకరోజు పంపిణీలో పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- పంపిణీపై మంత్రులతో బాబు టెలికాన్ఫరెన్స్

**అమరావతి :** రాజముద్రతో అన్నదాతలకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. రీ సర్వే పూర్తన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీని ప్రారంభించామని పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపణీపై ముఖ్యమంత్రి శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రికి రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా మత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై

మిగతా 5 లో





3

# మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే లక్ష్యం

పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై శ్రీధర్ బాబు



03

# తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారం

- ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం
- ఇరు రాష్ట్రాల అధికారులకు కమిటీలో చోటు



# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు

## నెలాఖరులో నోటిఫికేషన్ ఛాన్స్

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి

**హైదరాబాద్, జనవరి 2:** ఈ నెలాఖరు కల్లా మున్సిపాలిటీల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని మున్సిపల్ ఎన్నికలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్‌చాట్ చేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ నేతల వ్యవహార శైలి చూస్తున్నామని.. వారి పంతం నెగ్గించుకోవడానికి ఏమైనా చేస్తారని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడే ముఖం బీఆర్ఎస్ నేతలకు లేదని ఎద్దేవా చేశారు. తమ తప్పు ఉంటే అసెంబ్లీలో నిరూపించాలని సవాల్ విసిరారు. మూసీ అంశంలో బీఆర్ఎస్ నేతలే రన్నింగ్ కామెంటరీ చేశారని ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభావం కోల్పోయిందని.. ఉనికి కాపాడుకోవడానికి ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రేగా పథకంపై, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేక బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. పేదవారి పథకం గురించి బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థులకు వేడి నీటిని అందించడానికి సోలార్ పవర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఇందుకోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో కనీసం గౌరవం ఇవ్వలేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

## తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టికెట్లు




**హైదరాబాద్, జనవరి 2:** ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను విద్యార్థుల తల్లిదండ్రుల వాట్సాప్‌కి పంపనున్నట్టు ఇంటర్ బోర్డు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 45 రోజుల నుంచి రెండు నెలల ముందే తల్లిదండ్రుల వాట్సప్‌నకు వారి పిల్లల హాల్‌టికెట్లను పంపనున్నారు. తద్వారా హాల్ టికెట్‌లో తప్పొప్పులను ముందే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు హాల్‌టికెట్‌లో ముద్రించిన వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కి సమాచారం ఇవ్వాలని ఇంటర్ బోర్డ్ ఓ ప్రకటనలో తెలిపింది. హాల్‌టికెట్ నంబర్, పరీక్షా కేంద్రం చిరునామాతో పాటు ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. అధిక శాతం తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్ ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

# స్కూలు బస్సు బోల్తా..

## 40మంది విద్యార్థులకు గాయాలు



**ఖమ్మం, జనవరి 2:** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణెళిశ్‌పాడు వద్ద స్కూల్ బస్సు అదుపుతప్పి కాల్వలో బోల్తా పడింది. వేంసూరు మండలం మద్దులగూడెంలోని వివేకానందా విద్యాలయం నుంచి సుమారు వంద మంది విద్యార్థులతో గణెళిశ్‌పాడు, ఎల్ఎస్ బంజరు, కేఎం బంజరు, మార్లకుంట, ముత్తుగూడెం తదితర గ్రామాలకు బయలుదేరింది. గణెశ్‌పాడు గ్రామ శివారులోకి రాగానే.. డ్రైవర్ వేగంగా బస్సు నడపంతో అదుపుతప్పి కాల్వలోకి పల్టీ కొట్టిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో దాదాపు 40మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను విద్యార్థుల తల్లిదండ్రులు, వీఎం బంజరు పోలీసులు.. పెనుబల్లి, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రైవేటు వైద్యశాలలకు తరలించారు.

# మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు

మొదటి పేజీ తరువాయి

ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీపరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్సల్టెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉందని, అందులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నామని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతినది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదని రేవంత్ వివరించారు. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు



మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఆలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చి నిర్మిస్తామని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే మూడు నెలల్లో అంచనాలు ఫైనల్ చేస్తామని ప్రకటించారు. ఏడీబీ బ్యాంకు రూ.4,100 కోట్ల రుణం ఇస్తుందన్నారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. డిపిఆర్ పూర్తయ్యాక అసెంబ్లీలో చర్చిస్తామని, సభ్యుల సూచనలు కూడా స్వీకరిస్తామని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పాలని సూచించారు. పేదలకు మంచి ఇళ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. తాము మంచి పని చేయాలనుకుంటున్నాం? మీ సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. డీపీఆర్ సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటామని గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# యూరియా కొరతపై వాయిదా తీర్మానం



## తిరస్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ■ చర్చించాల్సిందేనంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్టు

**హైదరాబాద్, జనవరి 2:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రెండోరోజు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. యూరియా కొరతపై చర్చ జరపాలంటూ బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. దీంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ సభ్యుల నిరసనపై మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ఇలా చేయడం సరికాదన్నారు. ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రతీ అంశంపై జవాబు చెబుతామని తెలిపారు. ప్రశ్నోత్తరాలు జరుగుతున్నాయని... ముఖ్యమైన అంశాలపై చర్చించాల్సి ఉందన్నారు. సభకు సహకరించాల్సిందిగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మంత్రి శ్రీధర్ కోరారు. సభ్యుల ఆందోళనల నడుమే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. అంతకుముందు అసెంబ్లీ మెంబర్స్ ఎంట్రీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేశారు. యూరియా కొరతపై చర్చించాలంటూ ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. రాష్ట్రంలో యూరియా కొరతపై శాసనసభలో బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులు, ఎరువుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానల వల్ల కలుగుతున్న నష్టాలపై సభలో వెంటనే చర్చ చేపట్టాలని ఎమ్మెల్యేలు కేటీఆర్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్ కోరారు. ఈ మేరకు తెలంగాణలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులపై సభలో వెంటనే చర్చ జరపాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాయిదా తీర్మానం పెట్టారు.

# అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్

## గన్ పార్క్ వద్ద ధర్నా.. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు

## సభలో మాట్లాడనీయకుండా మైక్ కట్ చేస్తారా

## స్పీకర్ తీరుపై హరీష్ రావు అసహనం

**హైదరాబాద్, జనవరి 2:** శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. సీఎం మాట్లాడిన తర్వాత సభలో మాట్లాడేందుకు, నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. సభలో ప్రభుత్వం పెట్టే బిల్లులపై చర్చకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేల ప్రవేశద్వారం వద్ద వారు ఆందోళనకు దిగారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారంటూ నినాదాలు చేశారు. అనంతరం గన్‌పార్క్ వద్దకు వెళ్లి అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. సభలో సభ్యులకు సమాన హక్కులుంటాయని.. వాటిని స్పీకర్ కాపాడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఏడు రోజుల సభ



నిర్వహణపై బీఏసీలో చర్చకు రాలేదని చెప్పారు. సభలో చర్చించే అంశాలను 24 గంటల ముందు పంపాలని డిమాండ్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదని ఆక్షేపించారు. నిరసనలు తెలిపేందుకు మైక్ ఇవ్వకపోవడం.. ప్రతిపక్షం గొంతు నొక్కడమేనన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో నిరసన తెలపడం ప్రతిపక్ష సభ్యుల హక్కు అని చెప్పారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఏకపక్ష వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అసెంబ్లీ నుంచి గన్‌పార్క్ వద్దకు కాలినకడన వచ్చిన ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇది శాసనసభనా? గాంధీ భవనా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో మూసీ సుందరీకరణ అంశంపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# డీజీపీ ఎదుట బర్సే దేవా లొంగుబాటు

**హైదరాబాద్, జనవరి 2:** మావోయిస్టు పార్టీకి మరో ఎదరుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టు నేతల పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, పార్టీ బలహీనపడటం, ఆరోగ్య సమస్యలు ఇతరత్రా కారణాలతో గత సంవత్సరం వందల్లో మావోయిస్టులు పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ఇది మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బే అని చెప్పుకోవచ్చు. తాజాగా మరోసారి మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. మరో కీలక నేత పోలీసుల ముందు లొంగిపోయారు. మావోయిస్టు ముఖ్య నేత బర్సే దేవా.. డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. దేవా మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తున్నారు. మావో అధినేత హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ సాయిధ బలగాల వ్యవహారాలను బర్సే దేవా చూస్తున్నారు. హిడ్మా, బర్సే దేవా ఒకే గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. మావోయిస్టు పార్టీకి ఆయుధాల సరఫరాలో దేవా అత్యంత కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు డీజీపీ ముందు దేవా లొంగిపోగా. అతడి నుంచి మౌంటెన్ ఎల్ఎంజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేవాతో పాటు మిల్టీ ఆపరేషన్ సభ్యులు కూడా సరెండర్ అయ్యారు. శనివారం బర్సే దేవాను మీడియా ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. దేవా లొంగిపోవడం, తదితర వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో చెప్పనున్నట్లు తెలుస్తోంది

# అన్వేష్ కోసం ముమ్మర దర్యాప్తు

## ఇన్‌స్టాగ్రామ్ నిర్వాహకులకు పోలీసుల లేఖ

**హైదరాబాద్, జనవరి 2:** యూట్యూబర్ అన్వేష్‌పై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అన్వేష్ యూజర్ ఐడీ వివరాలు సమర్పించాలని కోరుతూ ఇన్‌స్టాగ్రామ్ నిర్వాహకులకు పోలీసులు లేఖ రాశారు. ఇన్‌స్టాగ్రామ్ నుంచి సమాధానం కోసం పోలీసులు వేచి చూస్తున్నారు. కాగా.. ఇటీవల హిందూ దేవతలపై అన్వేష్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. విదేశాల్లో ఉంటూ దేవీదేవతలపై అన్వేష్ వివాదాస్పద కామెంట్స్ చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. అన్వేష్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఈ వ్యాఖ్యలపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో అన్వేష్‌పై సినీనటి, బీజేపీ నేత కరాటే కళ్యాణి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అతడిపై బీఎన్ఎస్ సెక్షన్లు 352, 79, 299, ఐటీ చట్టంలోని 67 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా కూడా అన్వేష్‌పై వరుస ఫిర్యాదులు వస్తున్నాయి. అన్వేష్‌ను వెంటనే భారత్‌కు రప్పించాలని... అరెస్ట్ చేయాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. హీరోయిన్ల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన కామెంట్స్‌ను నిరసిస్తూ అన్వేష్ ఓ వీడియో చేశారు. అంతా బానే ఉంది. కానీ ఆ వీడియోలోనే హిందువులు దేవతగా కొలిచే సీతమ్మ వారితో పాటు ద్రౌపదిపై అన్వేష్ జుగుప్సకరమైన వ్యాఖ్యలు చేశారు. దీంతో హిందూ సంఘాలతో పాటు నెటిజన్లు కూడా ఆ వీడియోపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

సమయం


# కేంద్రం కొత్త అడుగు




- తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారం
- ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం
- ఇరు రాష్ట్రాల అధికారులకు కమిటీలో చోటు

**న్యూఢిల్లీ, జనవరి 2:** తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది. ఈ కమిటీని నోట్ఫై÷ చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.

## జలవివాదాల పరిష్కారానికి చొరవ

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, జనవరి 2:** జల వివాదాల పరిష్కారానికి కేందప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నోటిఫై చేసిందని తెలిపారు. కేంద్ర జల వనరుల సంఘం ఛైర్మన్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగురాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి. తెలంగాణ, ఆంధప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోటిఫై చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కమిటీకి కేంద్ర జల వనరుల సంఘం ఛైర్మన్ నేతృత్వం వహించనున్నారు.

# కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే



- రేవంత్ భాష తీరు దారుణం
- కేసీఆర్‌ను ఉరి తీయాలంటారా?
- అలా అయితే రేవంత్‌ను పదిసార్లు ఉరితీయాలి
- హరీష్ రావు బబుల్ షూటర్ మాత్రమే
- మీడియాతో కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, జనవరి 2:** జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయంగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును పక్కన పెట్టిన కేసీఆర్‌ను ఉరి తీయాంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మీద సీఎం భాష సరికాదన్నారు. కేసీఆర్‌ను ఒకసారి ఉరితీయాలంటే రేవంత్ రెడ్డిని పదిసార్లు ఉరి తీయాలంటూ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కవిత మాట్లాడుతూ.. ఈ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానాలు చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అని పట్టుబట్టారు. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవుపలికారు. ఈ విషయంలో ఒక కూతురుగా తన రక్తం ఉడుకుతోందన్నారు. ఉద్యమకారుడిని ఉరితీయాలని అంటే రక్తం మరుగుతోందని చెప్పారు. శాసన మండలి వద్ద మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. నా రాజీనామా ఆమోదం కోరేందుకు మండలికి వచ్చాను. కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు సరికాదు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడి నోరు మూయించాలి. బీఆర్ఎస్ మనుగడ కొనసాగాలంటే ఆయన అసెంబ్లీకి రావాలి. నదీ జలాల అంశాన్ని పిల్లకాకుల మీద వదిలేయవద్దు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవులు ఇచ్చారని కవిత వ్యాఖ్యానించారు. సొంత జిల్లా మహబూబ్ నగర్‌కు రేవంత్ తెచ్చిన ప్రాజెక్టులు ఎన్ని అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును ఉద్దేశించి కవిత మరోసారి తీవ్రమైన ఆరోపణలు చేశారు. హరీష్‌రావు ఒక బచ్చా అని అన్నారు. ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏం తెలుసు అంటూ హరీష్‌ను టార్గెట్ చేస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ సభకు రాకపోతే హరీష్ రావే అన్నీ చూసుకోవడం సరికాదని.. కేసీఆర్ సభకు వచ్చి సమాధానం చెప్పాలని కవిత వ్యాఖ్యలు చేశారు.

# మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే లక్ష్యం

### జీహెచ్ఎంసీలో మెరుగైన సేవలను అందిస్తాం

### పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### నిపుణుల సలహాతో ముందుకు వెళ్లాలన్న కూనంనేని



**హైదరాబాద్, జనవరి 2:** మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై చర్చలో శ్రీధర్ బాబు మాట్లాడారు. జీహెచ్ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. హైదరాబాద్‌ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే గ్రేటర్ విలీనం జరిగిందన్నారు. మూసీ విషయంలో సీఎం ఎవరి పేర్లు ప్రస్తావించలేదు. పేర్లు ప్రస్తావించనప్పుడు భారత రాష్ట్ర సమితి సభ్యులు ఎందుకు స్పందిస్తున్నారు. మూసీ విషయంలో సభ్యుల సూచనలు స్వీకరిస్తామని సీఎం చెప్పారు. గ్రేటర్‌ను ఎన్ని కార్పొరేషన్లుగా విభజించాలో అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకెళ్తాం. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రాథమికంగా అనుకుంటున్నాం. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 174 పాయింట్లు ఉంది. నగరంలో గాలి నాణ్యత ముమ్ముందు మరింత పడిపోకూడదని భావిస్తున్నాం. కాలుష్యం మరింత పెరిగిపోకూడదనే.. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించే పక్రియ చేపట్టాం అన్నారు. హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా.. మెట్రో విస్తరణ చేపట్టాలని నిర్ణయించాం. అనుమతులు, నిర్వహణలో సమస్యలు రావొద్దనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేస్తోంది. హైదరాబాద్‌లో ముమ్మందు మొత్తం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం అని మంత్రి వెల్లడించారు. జీహెచ్ఎంసీలో వార్డుల సమస్య ఉంటే పరిష్కరిస్తాం. ఇప్పటికే 8 మంది జోనల్ కమిషనర్లను నియమించాం. హైదరాబాద్ పరిపాలన కోసం ప్రత్యేకంగా ఇద్దరు ఐఏఎస్ అధికారులను నియమించాం. గత ప్రభుత్వం సిబ్బందిని నియమించకుండానే జిల్లాలను 33కి పెంచింది. 33 కలెక్టరేట్‌లను నిర్మించింది కానీ.. వాటిలో సిబ్బంది లేరు. ఈ ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ద్వారా కలెక్టరేట్లలో సిబ్బందిని నియమించాం. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడించింది. ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు ఉంటే.. అది కూడా తొలగించారని శ్రీధర్ బాబు అన్నారు. మున్సిపాలిటీల విలీనంతో హైదరాబాద్.. అతిపెద్ద నగరంగా అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందని సీపీఐ ఎమ్మెల్సీ కూనంనేని సాంబశివరావు అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. వికేంద్రీకరణలో జాగ్రత్త వహించాలని, పరిపాలన సామర్థ్యాన్ని సరిచూసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రపంచ మహానగరంగా మారాలని గొప్పలకు పోతే తిప్పలు తప్పవన్నారు. మౌలిక సమస్యలు ఎలా పరిష్కరించాలన్న దానిపై ఆలోచన చేయాలని చెప్పారు. వర్షాకాలంలో చిన్న వర్షాలకే హైదరాబాద్‌లో ట్రాఫిక్‌జామ్ అవుతుందన్నారు. జిల్లాలు మహానగరంలో విలీనం అవుతున్నాయని, ప్రపంచంలో ఉన్న సౌకర్యాలు కల్పించే అవకాశముందని చెప్పారు. దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. కాలుష్య, డ్రైనేజీ, రోడ్డు వంటి అంశాలపై మేధావులతో చర్చించాలని చెప్పారు.

# మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి

### పేదలకు అన్యాయం జరగకుండా చూడాలి


### అసెంబ్లీలో ఎఐఎం సభ్యుడు అక్బరుద్దీన్



**హైదరాబాద్, జనవరి 2:** మూసీ ప్రక్షాళనతో నిరుపేదల బతుకులు చితికిపోవద్దని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ ప్రక్షాళనపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచి చేస్తారా? మధ్యలో నుంచి చేస్తారా అని ప్రశ్నించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉందని అడిగారు. ప్రపంచంలో కాలుష్యంలో మూసీ 8వ స్థానంలో ఉందని తెలిపారు. మూసీ? ఈసా నదులు కావు.. అవి ఇప్పుడు సీవరేజ్ ప్లాంట్లు అని అక్బరుద్దీన్ విమర్శించారు. నగరంలోని మురుగు అంతా మూసీ నదిలోకే వెళ్తోందని తెలిపారు. గండిపేట జలాశయంలో కూడా మురుగు నీరు కలుస్తుందని అన్నారు. దశాబ్దాల కింద నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచాలని కోరారు. నీటి నిల్వ సామర్థ్యం పెంచితే గోదావరి జలాలను తరలించవచ్చని తెలిపారు. చార్మినార్ వద్ద మూడేళ్ల కిందట మొదలుపెట్టిన పెడస్ట్రియన్ ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు.

# నేడు కొండగట్టుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

### టీటీడీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**హైదరాబాద్, జనవరి 2:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కల్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ఛైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

# టూవీలర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### ప్రమాదంలో దంపతుల దుర్మరణం

**హైదరాబాద్, జనవరి 2:** ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహేద్ నగర్‌లో చోటు చేసుకుంది. సూర్యాపేట జిల్లాకు చెందిన తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు ఇటీవల దిల్‌సుఖ్‌నగర్ కొత్తపేటలో నివసిస్తున్న తమ కుమార్తె వద్దకు వచ్చారు. గురువారం సాయంత్రం ట్యాంక్ బండ్ చూసేందుకు వారు బైక్‌పై బయలుదేరారు. మూసారాంబాగ్ హైటెక్స్ మోటర్స్ సమీపంలో.. వెనుక నుంచి వేగంగా వచ్చిన దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ ఆర్డినెరీ బస్సు.. వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దంపతులు రోడ్డుపై పడిపోయారు. వారిపై నుంచి బస్సు వెనుక టైర్ వెళ్లడంతో తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే కొత్తపేటలోని మృతుల కుమార్తెకు సైతం ఈ సమాచారం అందించారు.





## సంపాదకీయం

# విప్లవాత్మక నిర్ణయాలకు ఇదే సమయం!

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి.. ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం చిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య, వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకులు లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ది వైపు కాకుండా ఓటు బ్యాంక్‌కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకుపోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యాసాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తున్నాం. తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనక రంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగ డం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంత ర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిని తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం, కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మ–రోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య–వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది. రెండేళ్లు కావస్తున్నా ఉన్న భూమితో సరిపెట్టుకోకుండా రియల్ వ్యాపారం వైపు చంద్రబాబు పరుగులు తీస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం చూస్తున్నాం. ఇకపోతే దేశంలో దళితులు, ఆదివాసులు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్‌పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సింది. దేశ ఎన్నికల ప్రక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా మార్చాలి. దొంగ ఓట్లను, చోరబాటుదారుల ఓట్లను తొలగించాల్సిందే. అలాగే ఉచిత పథకాలను తగ్గించి, అభివృద్దికి నిధులు వెచ్చించాలి. అదేపనిగా లెక్కుకు మించి పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులను తొలగించాలి. కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు తీసుకునేలా కార్యాక్రమాలను విస్తరించాలి. కేవలం పేదలకు మాత్రమే నేరుగా పథకాలు అందించాలి. దుబారా పథకాలను తగ్గించాలి. అప్పుడే దేశం బాబుపడగలదు.




# పుతిన్ ఇంటిపై డ్రోన్ దాడుల నిజమే

### అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా
### ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

**మాస్కో, జనవరి 2:** యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది. ఉక్రెయిన్ దళాలు ఈ దాడికి పాల్పడ్డాయంటూ రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే. వీటిని పలు దేశాలు ఖండిస్తున్న నేపథ్యంలో.. దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులోభాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ఓ వీడియో విడుదల చేసింది. రష్యా సైనిక నిఘా సంస్థ అధిపతి అడ్మిరల్ ఇగోర్ కోస్త్యుకోవ్ మాస్కోలోని యూఎస్ మిలిటరీ అటాచ్



అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా కోస్త్యుకోవ్ మాట్లాడుతూ.. దాడికి ఉపయోగించిన మానవరహిత విమానం శకలాలను తాము కనుగొన్నట్లు తెలిపారు. తమ దళాలు కూల్చివేసిన అనేక డ్రోన్లలోని నేవిగేషన్ వ్యవస్థలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. వీటిని తమ ప్రత్యేక నిపుణులతో పరిక్షించగా.. డ్రోన్ల దాడి లక్ష్యం నోవ్‌గొరొడ్ ప్రాంతం లోని పుతిన్ నివాసమేనని నిర్ధరణ అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆ వివరాలన్నింటినీ కోస్త్యుకోవ్ అమెరికాకు అప్పగించారు. ఇక, ఉక్రెయిన్ ఈ దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వలేదు. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో దాడి ఆధారాలను రష్యా అమెరికాకు ఇవ్వడం గమనార్హం. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ దాడితో అమెరికాకు కూడా మింగుడుపడడం లేదు. ఇది ట్రంప్ తీసుకున్న చర్యలకు విఘాతంగా మారనుంది.

# ఈవీఎంలపై దుమారం వేళ.. కర్ణాటకలో ఊహించని షాక్

### ఈవీఎంల పనితీరుపై జనం సంతృప్తి వ్యక్తం ● రాహుల్ తరచూ విమర్శలపై బీజేపీ ఫైర్




**బెంగళూరు, జనవరి 2:** ఈవీఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్‌కు అశనిపాతం లాంటి అనుభవం ఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై బీజేపీ విమర్శలు గుప్పించింది. ఈవీఎంలను తప్పు పట్టడం ద్వారా రాహుల్ రాజకీయం బయటపడిందని విమర్శలకు పదను పెట్టింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ అథారిటీ గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం.. ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని 69.39శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ఫలితాలపై కర్ణాటక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది. ఎన్నికలను, ఈవీఎంలను, మన ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రజలు నమ్ముతున్నారు. ఈ సర్వే కాంగ్రెస్‌కు చెంపపెట్టు. ప్రజాభిప్రాయం ఎలా ఉందో తెలిసినా.. సిద్ధరామయ్య ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు.



# శ్రీశైలంలో చిరుత సంచారం

### ఓ ఇంటి ముందు తచ్చాడినట్లు సీసీ కెమెరాల్లో గుర్తింపు

**శ్రీశైలం, జనవరి 2:** పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో చిరుత పులి కలకలం సృష్టించింది. ఓ ఇంటి ప్రాంగణంలోకి చొరబడింది. ఇంటి ఆవరణలో ఆహారం కోసం అటు, ఇటు తిరిగి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సత్యనారాయణ అనే వ్యక్తి పాతాళగంగ మెట్లవైపు రేకులషెడ్డు ఇల్లు కట్టుకుని జీవిస్తున్నాడు. ఆ ప్రాంతంలో చిరుతపులి తిరుగుతోందని సత్యనారాయణకు తెలిసింది. అప్రమత్తంగా ఉండేందుకు ఇంటి ఆవరణలో సీసీ టీవీ కెమెరాలు పెట్టించాడు. ఈ నేపథ్యంలోనే గురువారం అర్ధరాత్రి ఓ చిరుత ఇంటి ఆవరణలోకి చొరబడింది. అది ఆహారం కోసం ఇంటి ఆవరణలో కలియతిరిగింది. ఏమీ దొరక్కపోవటంతో అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సత్యనారాయణ ఇంటి దగ్గరకు చిరుత రావటం ఇది మొదటి సారి కాదు.. ఇంతకు ముందు ఓ సారి వచ్చింది. కృష్ణానది తీరం కావటంతో చిరుతలు పెద్ద ఎత్తున ఆ ప్రాంతంలో సంచరిస్తున్నాయి. నల్లమల్ల అడవుల్లో ప్రస్తుతం 87 పెద్ద పులులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

# చెడగొడితే రిప్లై ఇలానే ఉంటుంది

### పాక్‌కు జైశంకర్ కౌంటర్



**తమిళనాడు, జనవరి 2 :** భారత్–పాక్ వివాదంలో అమెరికా–చైనా జోక్యం అంశంపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్‌కు ఏం చేయాలో, ఏం చేయకూడదో చెప్పే స్థాయి ఎవరికి లేదని పరోక్షంగా హెచ్చరించారు. పాకిస్థాన్ లాంటి చెడ్డ పొరుగుదేశంతో భారత్ సరిహద్దు పంచుకోవాల్సి రావడం నిజంగా బాధాకరమన్నారు. శుక్రవారం ఐఐటీ మద్రాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇండియా ఎయిర్‌ఫోర్స్ కెపాసిటీ ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. పాక్ టెర్రరిస్టులను వారి సొంత దేశంలో భారత్ మట్టి కరిపించింది. అంతే కాకుండా ఇది జస్ట్ ట్రైలర్ మాత్రమేనని దాయాది దేశాన్ని హెచ్చరించింది. ఆ తదనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో కాల్పులు విరమణ జరిగింది. ఇంతవరకూ బాగానే ఉన్నా ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరు తలనొప్పిగా మారింది. ఈ యుద్ధం తాను చెబితేనే ఆగిందని, పన్నులు పెంచుతానని హెచ్చరించడంతో ఇరు దేశాలు యుద్ధాన్ని ఆపాయని క్రెడిట్ కొట్టే ప్రయత్నం చేశారు. భారత్ ఈ విషయంపై ఎన్నిసార్లు వివరణ ఇచ్చినా ట్రంప్ తన తీరు మార్చుకోవడం లేదు. ఇది చాలదన్నట్లు ఇటీవల డ్రాగన్ కంట్రీ సైతం ఇదే తంతు ఎత్తుకుంది. ఇండియా పాక్ యుద్ధాన్ని తామే నివారించామని ఇటీవల ఆదేశ విదేశాంగ శాఖ మంత్రి ప్రగల్భాలు పలికారు. ఈ సందర్భంలో భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. " భారత్‌కు ఏంచేయాలో, ఏం చేయకూడదో చెప్పే హక్కు ఎవరికీ లేదు తమ దేశాన్ని ఎలా రక్షించుకోవాలో ఇండియాకు చాలా క్లియర్‌గా తెలుసు" అంటూ పరోక్షంగా ఈ రెండు దేశాలకు కౌంటరిచ్చారు. అనంతరం పాకిస్థాన్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ " ప్రతిఒక్కరికీ చుట్టుప్రక్కల వారు ఉంటారు. అలాగే భారత్‌కు ఉన్నారు. అయితే వారు చెడ్డవారు. మన సరిహద్దుకు పశ్చిమ దిక్కునున్న దేశం దిక్కు చూస్తే వారు తరచుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఉంటారు. మన ప్రజలను టెర్రరిజం నుంచి కాపాడుకోవాల్సిన హక్కు దేశానికి ఉంది. ప్రస్తుతం అదే చేస్తున్నాం" అని జైశంకర్ అన్నారు. అదేవిధంగా ఆయన సిందూనది జలాల ఒప్పందం అంశంపై మాట్లాడుతూ. "చాలా సంవత్సరాల క్రితం సిందూనది జలాల ఒప్పందం చేసుకున్నాము. కానీ దశాబ్దాలుగా మనకు సత్సంబంధాలు లేవు. మంచి సంబంధాలు లేనప్పుడు దాని ఫలితాలు అదే విధంగా ఉంటాయి. దయచేసి మీరు మాకు నీరు ఇవ్వండి మేము మాత్రం ఉగ్రవాదులని మీ దేశానికి పంపుతాము అంటే ఏలా కుదురుతుంది" అని జైశంకర్ ప్రశ్నించారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26మంది టూరిస్టులు మృతి చెందారు. దీనికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్‌లో దాదాపు 100కు పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

# శబరిమల బంగారం చోరీ వ్యవహారం

- దొరికింది తక్కువే అన్న అనుమానంలో సిట్
- మరింత లోతుగా దర్యాప్తునకు రంగం సిద్ధం

**తిరువనంతపురం, జనవరి 2:** శబరిమల ఆలయ పునరుద్ధరణ పనుల్లో చోరీకి గురైన బంగారంలో ఇప్పటివరకు దొరికినదానికంటే ఇంకా ఎక్కువే పోయి ఉంటుందని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అనుమానిస్తోంది. ఇప్పటి వరకుఎ రికవరీ జరిగిన సొత్తు విలును అంచనా వేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఉందా అని ఆరా తీస్తున్నారు. ముగ్గురు నిందితుల్ని తమ కస్టడీకి అప్పగించాల్సిందిగా కోరుతూ కొల్లం విజిలెన్స్ కోర్టుకు సమర్పించిన దరఖాస్తులో సిట్ ఈ అనుమానం వ్యక్తం చేసింది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని సిట్ తన పిటిషన్‌లో పేర్కొంది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత మిగిలిన బంగారాన్ని నిందితులు మింగేశారని అభియోగం. ద్వారపాలక విగ్రహాల నుంచి, వాటికి సమీపంలోని రెండు స్తంభాల నుంచి బంగారం పూసిన రేకుల్ని తొలగించారని, గర్భగుడి ద్వారం నుంచి ఇలాంటి ఏడు రేకులు తొలగించి వాటికి బంగారు పూత తిరిగి పూశారని సిట్ కోర్టుకు తెలిపింది. గర్భగుడి నుంచి తొలగించిన ప్లేట్లలో రెండింటిపై విష్ణుమూర్తి దశావతారాలు చెక్కి ఉన్నాయని వివరించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ పొట్టి తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు బంగారం అప్పగించాడు. ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూసిన రాగి ప్లేట్లపై వాస్తవానికి ఇంకా ఎక్కువ పరిమాణంలో బంగారం ఉందని సిట్ వెల్లడించింది. ఈ కేసులో బంగారాన్ని దొంగిలించిన వ్యక్తి, కొన్న వ్యక్తి కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని



ఎలా కలవగలిగారని ముఖ్యమంతి పినరయి విజయన్ ప్రశ్నించారు. ఈ కేసు దర్యాప్తు కేరళ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతోందని, కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నట్లు తన కార్యాలయ జోక్యమేమీ లేదని స్పష్టంచేశారు. సిట్ దర్యాప్తుపై ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు.

# అన్నదాతలకు నూతన సంవత్సర కానుక

మొదటి పేజీ తరువాయి

దిశానిర్దేశర చేశారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఒకరోజు పాల్గొంటానని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫొటోలతో భూమి హక్కు పత్రాలను పంపిణీ చేశారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ చర్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. తాము అధికారంలోకి రాగానే రీ సర్వే చేసి తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ఇవాళ ఏపీ వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేలాది గ్రామాల్లో సంబరంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ మొదలైందని తెలిపారు. జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలో రాజముద్ర ఉన్న వాటిని పంపిణీ చేస్తోండటంతో ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో ప్రతి గ్రామంలో



రెవెన్యూ సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని అన్నారు. వివాదాలు లేని స్థలాలను కూడా రీ సర్వే పేరుతో అడ్డదిడ్డంగా చేసి వివాదాస్పదం చేశారని మండిపడ్డారు. భూమే ప్రాణంగా బతికే రైతన్నలకు భూ సమస్యలు లేకుండా చేయడం మన లక్ష్యమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం అసంబద్దంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామని తెలిపారు. నేడు పాసుపుస్తకాల పంపిణీ ప్రతి ఇంట్లో కొత్త సంతోషాన్ని తెస్తోందని అన్నారు. పాసుపుస్తకాలపై తమ బొమ్మలకు నాటి పాలకులు రూ.22 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం మన ప్రథమ కర్తవ్యం కావాలని సూచించారు. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్దిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని ఆదేశించారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో ఎక్కువగా చొరవ తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.

## పెట్టుబడుల సాధనలో ముందంజలో ఆంధ్ర

### బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికపై లోకేశ్ పోస్ట్

**అమరావతి :** పెట్టుబడుల సాధనలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలిచిందని బ్యాంక్ ఆఫ్ బరోడా తాజా నివేదికలో వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ పోస్ట్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ముందుకు దూసుకెళ్తుందని అంటూ ఈ విషయాన్ని లోకేశ్ పంచుకున్నారు. 2025- 2026 ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రకటించిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. 13.1 శాతంతో ఒరిస్సా, 12.8 శాతంతో మహారాష్ట్రలకు రెండు, మూడు స్థానాలు వచ్చాయని వెల్లడించారు. దేశం మొత్తం పెట్టుబడుల్లో 51.2 శాతం ఈ మూడు రాష్ట్రాలు సాధించాయని



వివరించారు. దేశవ్యాప్తంగా పెట్టుబడి ప్రకటనలు 26.6 లక్షల కోట్లు అని ఈ నివేదికలో పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే దేశవ్యాప్తంగా 11.5 శాతం వృద్ధి సాధించిందని చెప్పుకొచ్చారు. వేగవంతమైన నిర్ణయాలు, స్థిరమైన విధానాలే ఏపీ విజయానికి కారణమని తెలిపారు. పోర్టులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్, ఎనర్జీ, డిజిటల్ మౌలిక వసతులపై ఏపీ దృష్టి సారించిందని పేర్కొన్నారు. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మొబిలిటీ రంగాల్లో ఏపీకి భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. దేశంలోనే పెట్టుబడులకు కేంద్ర బిందువుగా ఏపీ మారిందని చెప్పుకొచ్చారు. కనెక్టివిటీ, ఫ్రెండ్లీ పాలసీలు కలిగి ఉండటంతోనే ఏపీ తొలి ఎంపికగా మారిందని వెల్లడించారు. భారతదేశ పారిశ్రామిక అభివృద్ధికి ఏపీ రథసారధి అంటూ ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## ఏడాదిలో మచిలీపట్నం పోర్టు పూర్తి

మొదటి పేజీ తరువాయి

రూ.400 కోట్లతో పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు శ్రీకారం చుట్టాలని అనుకుంటున్నామని తెలిపారు మంత్రి కొల్లు రవీంద్ర. పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు ఎక్కడ ఫ్లైఓవర్, అండర్ పాసులు ఉండాలో అధికారులు ప్రణాళికలు వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మచిలీపట్నం, విజయవాడ జాతీయ రహదారిని 6 లైన్లుగా విస్తరించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇందుకోసం రూ. 2 వేల కోట్లు ఖర్చవుతాయని వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదన చేశామని తెలిపారు. విజయవాడ నుంచి గోశాల వరకు రోడ్డు విస్తరణ చేయాలని ఆలోచన చేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి కొల్లు రవీంద్ర. పెడన, గుడివాడ ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో హైవేకు సంబంధించి కొన్ని ప్రతిపాదనలు చెప్పారని ప్రస్తావించారు. కత్తిపూడి, ఒంగోలు జాతీయ రహదారి 350 కిలోమీటర్లు ఉంటుందని వెల్లడించారు. ఈ



రహదారికి తీర ప్రాంత గ్రామాలు తాళ్లపాలెం, గిలకలదిండి, కోడూరు ప్రాంతాలను కలపాలని ఎమ్మెల్యేలు చెప్పారని అన్నారు. తీర ప్రాంతాలను కలుపుతూ హైవే నిర్మాణం చేస్తే ఆయా గ్రామాల్లో కూడా అభివృద్ధి జరుగుతుందని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. పామర్రు నుంచి చల్లపల్లి వరకు ఉన్న రహదారిని పీఎం గతి శక్తి ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. 4 లైన్ల నుంచి 6 లైన్ల రహదారిని అభివృద్ధి చేసే క్రమంలో ఇప్పుడు ఉన్న సమస్యలు పరిష్కారం చేసేలా డీపీఆర్‌లో పెట్టాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారని అన్నారు. కంకిపాడు నుంచి గుడివాడ వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన చేశామని వెల్లడించారు. ఆయా ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయంటే దానికి అనేక కారణాలు ఉన్నాయని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## అమరావతిని పట్టించుకోని జగన్

**అమరావతి :** జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నేలపాడులో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధాని 29 గ్రామాల్లో మౌలిక సదు-పాయలను రూపకల్పన చేయనుంది సీఆర్డీఏ. ఈ క్రమంలో నేలపాడు, మల్కాపురం గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. నేలపాడు గ్రామంలో మౌలిక సదుపాయాలపై ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. రాజధాని పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రూ.48 వేల కోట్లకు 2019లో టెండర్లు పిలిచామని చెప్పుకొచ్చారు. రూ.9 వేల కోట్ల విలువైన పనులు జరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వం రూ.3000కోట్ల చెల్లింపులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు. గత ప్రభుత్వం వారి కాంట్రాక్టులు కూడా రద్దు చేయలేదని ప్రస్తావించారు. మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ టెండర్లు పిలిచామని గుర్తుచేశారు. అమరావతిలో వర్షాలతో రెండు నెలలు పనులు జరుగలేదని చెప్పుకొచ్చారు మంత్రి నారాయణ. పనులు జరుగుతున్న ప్రాంతాల లెవెళ్ల ఆధారంగా గ్రామాల రోడ్లు లెవెల్ చేస్తామని వివరించారు. అమరావతిలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2058కి జనాభా ఎంత పెరుగుతోందనే అంచనాతో వర్షపు నీరు, డ్రైన్లు, తాగునీటి వసతి ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టర్‌ల సమస్యలను పరిష్కరించేందుకు కొంత సమయం పట్టిందని చెప్పుకొచ్చారు. రెండు నెలల తర్వాత మళ్లీ ఈ గ్రామాలకు వస్తానని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదల పరిష్కారం

మొదటి పేజీ తరువాయి


ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే,




సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది. ఈ కమిటీని నోటి÷ చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.

## నేడు కొండగట్టుకు పవన్ కళ్యాణ్

మొదటి పేజీ తరువాయి



నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కల్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ఛైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

## శ్రీకాకుళం జిల్లాకు రైల్వేశాఖ శుభవార్త

### పలు ప్రాజెక్టులకు ఆమోదం

### ఎక్స్ వేదికగా రామ్మోహన్ నాయుడు వెల్లడి

**న్యూఢిల్లీ :** శ్రీకాకుళం జిల్లా వాసుల దీర్ఘకాలిక రైల్వే డిమాండ్లకు పరిష్కారం లభించినందుకు ఎంతో ఆనందంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో వేలాది మంది ప్రయాణికుల సౌలభ్యం కోసం రైల్వే శాఖ.. జిల్లాలోని కీలక రైల్వే స్టేషన్‌లలో హాల్ట్‌లు మంజూరు చేసిందని తెలిపారు. పూరి-అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్.. ఇచ్ఛాపురం వద్ద, బెరంపురం- విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్.. తిలారు వద్ద, భువనేశ్వర్ - న్యూ విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్.. బారువ వద్ద హాల్ట్‌కు అనుమతిస్తూ రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. రైళ్ల నిలుపుదల త్వరలోనే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు రామ్మోహన్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రయోజనాన్ని ప్రామాణికంగా తీసుకుని, ఈ అంశంపై ఎంతోకాలంగా నిరంతరం కృషి చేస్తున్నాను. సానుకూల స్పందన ఇచ్చి సహకరించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, రైల్వే అధికారులకు కృతజ్ఞతలు. ఈ నిర్ణయం శ్రీకాకుళం జిల్లాకు మెరుగైన రైలు సౌకర్యాలు, అభివృద్ధి దిశగా వేసిన ఒక ముఖ్యమైన అడుగని రామ్మోహన్‌నాయుడు 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## ఆర్వోబి పనులపై అపోహలు వద్దు

### సకాలంలో పూర్తి చేయించే బాధ్యత నాది

### కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి

**గుంటూరు :** శంకర్ విలాస్ ఆర్‌ఓబీ పనులను సకాలంలో పూర్తి చేస్తామని, ఎవరు కూడా అపోహలకు గురి కావద్దని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఆర్‌ఓబీ పనులపై ఎవరూ అపోహలకు గురి కావద్దని అన్నారు. సకాలంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం గుంటూరు జిల్లాలో పెమ్మసాని పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. శంకర్ విలాస్ ఆర్‌ఓబీని చెప్పిన సమయానికే పూర్తి చేస్తామని క్లారిటీ ఇచ్చారు. 2027 జూలైలోపే ఈ ఆర్‌ఓబీని ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. జీజీహెచ్ వైపు 11 పిల్లర్లకుగాను 9 పూర్తి అవుతున్నాయని వెల్లడించారు. తాలూకా వైపు 5 ఫిల్లర్లు నిర్మించామని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఒక సైడు పనులు పూర్తి చేసి రెండో వైపు నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ పనుల దృష్ట్యా కార్మికుల సంఖ్యను పెంచి పనులు వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఆయా షాపుల యజమానులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. హైలెవెల్ క్రేన్లతో త్వరలో రైల్వేట్రాకుపై ఉన్న బ్రిడ్జిని తొలగిస్తామని అన్నారు. ల్యాండ్ ఎక్విజేషన్ కోసం కార్పొరేషన్ డబ్బు ఖర్చు చేస్తున్నామని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.



## శ్రీశైలంలో చిరుత సంచారం

మొదటి పేజీ తరువాయి

రేకుల షెడ్డు ఇల్లు కట్టుకుని జీవిస్తున్నాడు. ఆ ప్రాంతంలో చిరుతపులి తిరుగుతోందని సత్యనారాయణకు తెలిసింది. అప్రమత్తంగా ఉండేందుకు ఇంటి ఆవరణలో సీసీ టీవీ కెమెరాలు పెట్టించాడు. ఈ నేపథ్యంలోనే గురువారం అర్ధరాత్రి ఓ చిరుత సత్యనారాయణ ఇంటి ఆవరణలోకి చొరబడింది. అది ఆహారం కోసం ఇంటి ఆవరణలో కలియతిరిగింది. ఏమీ దొరక్కపోవటంతో అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సత్యనారాయణ ఇంటి దగ్గరకు చిరుత రావటం ఇది మొదటి సారి కాదు.. ఇంతకు ముందు ఓ సారి వచ్చింది. కృష్ణానది తీరం కావటంతో చిరుతలు పెద్ద ఎత్తున ఆ ప్రాంతంలో సంచరిస్తున్నాయి. నల్లమల్ల అడవుల్లో ప్రస్తుతం 87 పెద్ద పులులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.





తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నూతన సంవత్సర 2026 డైరీని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారి చేతుల మీదుగా గురువారం రాజ్ (లోక్)భవన్ లో ఆవిష్కరించి డైరీ ని గవర్నర్ గారికి అందించడం జరిగింది. ముందుగా రాష్ట్ర గవర్నర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య రాష్ట్ర కోకన్వీనర్లు పి ఆనందం, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, వల్లాల జగన్, కుడుతాడి బాపురావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు పద్మనాభరావు, గోపాల్ తదితరులు ఉన్నారు.

## తార్నాక డివిజన్ డీలిమిటేషన్ హద్దులపై డిప్యూటీ మేయర్ పరిశీలన

**హైదరాబాద్, జనవరి 02( సమయం న్యూస్).** జీహెచ్ఎంసి డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా నూతనంగా ఏర్పాటైన తార్నాక డివిజన్ హద్దులను గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసి ఏసీపీ పావని గారు పాల్గొన్నారు. తార్నాక డివిజన్ పరిధిలోకి వచ్చిన పలు కాలనీలు, బస్తీలను ప్రత్యక్షంగా సందర్శించి, డివిజన్ సరిహద్దులు, ప్రజలకు అందనున్న పౌరసేవలు, మౌలిక వసతుల అవసరాలపై అధికారులతో చర్చించారు. నూతన డివిజన్ ఏర్పాటు వల్ల స్థానిక ప్రజలకు పాలనా సౌలభ్యం, వేగవంతమైన సమస్యల పరిష్కారం, మెరుగైన అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతాయని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, సంబంధిత శాఖల సమన్వయంతో తార్నాక డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చార

## మల్కాజ్‌గిరి ఎంఎల్ఏ ని కలిసిన డిప్యూటీ కమీషనర్



**మల్కాజ్‌గిరి సమయం న్యూస్ 02 జనవరి :** ఈరోజు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు గౌరవ శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారిని వారి క్యాంపు కార్యాలయంలో అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ భోగీశ్వరులు గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ అల్వాల్ సర్కిల్ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ, రహదారి అభివృద్ధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలను వేగంగా పరిష్కరించాలని, అభివృద్ధి పనుల్లో అధికారుల సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే గారు అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీ భోగీశ్వరులు గారు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గారికి తెలిపారు

## బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన.....నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ.





**హైదరాబాద్:**తెలంగాణ భవన్ నందు. ఈరోజు నూతన సంవత్సర మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి గారితో కలిసి. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు,కల్వకుంట్ల తారక రామారావు గారినీ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం ఇచ్చి.... నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన. నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు.

## అంగన్వాడి చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు

● చిన్నారులతో కలసి కేక్ కట్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**రామారెడ్డి జనవరి 2( సమయం న్యూస్).:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలోని రిజిస్టర్లు, స్టోర్ రూమ్‌ను పరిశీలించి, అంగన్వాడి కేంద్రంలో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని, మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, సంబంధిత icds సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జనవరి 2( సమయం న్యూస్).:** శుక్రవారం రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకుంటున్న ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనుల పురోగతిని గమనించిన కలెక్టర్, లబ్ధిదారుడితో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు, తీసుకున్న రుణ వివరాలు, దశల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల కేటాయింపు పరిస్థితి, గతంలో నివసించిన ప్రాంతం, ప్రస్తుతం చేస్తున్న పని తదితర అంశాలపై లబ్ధిదారుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, నాణ్యతతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం గిద్ద గ్రామంలో డ్రైనేజీ కాలువలు, రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రత, పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు చేపడుతున్న చర్యలను ఆయన గమనించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా



పనిచేయాలంటే పిచ్చి మొక్కలు, చెత్తను పూర్తిగా తొలగించాలని, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా నిరంతరం శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కల తొలగింపుతో పాటు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారుకలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, RDO వీణ, తహసిల్దార్ ఉమలత, DPO, DM, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**చెన్నూరు జనవరి2( సమయం న్యూస్).:** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రుల నిర్మాణం చేపట్టి వైద్య సేవలను అందుబాటులో ఉంచుతుందని తెలిపారు. ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు



సూచించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి సందర్శించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి త్వరగా జారీ చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి.

**హైదరాబాద్ జనవరి2( సమయం న్యూస్) :** -డిసెంబర్ 31 నాటికే 4.04 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు సరఫరా-యాసంగి సీజన్‌లో 2018--19 సంవత్సరంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు మొత్తం 2.57 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. 2019--20 సంవత్సరంలో అక్టోబర్--డిసెంబర్ కాలంలో మొత్తం 2.42 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు నమోదయ్యాయి. -2020--21 సంవత్సరంలో యాసంగిలో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు కేవలం 1.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు మాత్రమే జరిగాయి. -2021--22 సంవత్సరంలో యాసంగి సీజన్‌లో డిసెంబర్ నాటికి 1.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. -2022--23 సంవత్సరంలో అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో కలిపి మొత్తం 2.63 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. -2023%--%24 సంవత్సరంలో యాసంగి సీజన్‌లో డిసెంబర్ నాటికి 2.17 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు నమోదయ్యాయి. -2024--25 సంవత్సరంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు మొత్తం 3.04 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. -ప్రస్తుత 2025--26 యాసంగి సీజన్‌లో అక్టోబర్ నుంచి డిసెంబర్ 31 వరకు మొత్తం 4.04 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి, ఇది గత 8 సంవత్సరాల్లో అత్యధికం. -యాసంగిలో డిసెంబర్ వరకు కేంద్ర కేటాయింపులు 5.60 లక్షల మెట్రిక్ టన్నులకు గాను, ఇప్పటికే 5.78 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తెప్పించుకోగలిగాము. -రైతులకు అవసరమున్నంతమేర యూరియా సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్ధం-రాష్ట్రంలో ఉన్న 12000 సెంటర్లలో, ఎక్కడో 2,3 సెంటర్లలో ఉన్న వరసలను చూపి రాజకీయ పబ్బం గడపాలని అనుకుంటున్నారు.- ఆతృతతో రైతులు అక్కడక్కడ షాప్ ల ముందూ నిల్చున్న సందర్భములను చూపి యూరియా కొరత అని ప్రచారం చేసి మీ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని అనుకుంటే రైతులు క్షమించరు-గత ప్రభుత్వ హయాంలో ఉన్న క్యూల సంగతి, ఆ క్యూలలో రైతులు మరణించిన సందరాలే గురించి నేను మాట్లాడదల్చుకోలేదు. -ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ రాష్ట్రంలో కూడా అమలు చేసాము-ఆ యాప్ ను ఉపయోగించిన పత్తి రైతులలో సన్న, చిన్నకారు రైతులే ఎక్కువ-వారు కూడా ఈ యాప్ ని వినియోగించి పత్తి అమ్మకాలు చేస్తున్నారు. -ఈ యాప్ ఆధారంగా యూరియా యాప్ ను రాష్ట్రంలో 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగాచేపట్టడం జరిగింది. -యాప్ మీద కూడా లేని పోని అపోహలు, గందరగోళం సృష్టించే ప్రయత్నాలు చేయడం దురదృష్టం. -ఈ యాప్ ను తీసుకొచ్చే ముందు రైతులందరికీ అవగాహన కల్పించాం. -ప్రతీ రిటైల్ అవుట్ లెట్ దగ్గర ఒక వాలంటీర్ ను ఉంచడం జరిగింది. -ఈ యాప్ ప్రయోగాత్మక దశలో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరించాం-కౌలు రైతులకు, పట్టాలు లేని రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకొన్నాం-నేను స్వయంగా రైతు వేదికల ద్వారా ఆయా జిల్లాల రైతులతో మాట్లాడితే వారు సంతృప్తి వ్యక్తం చేశారు. -యాప్ ద్వారా డిసెంబర్ 20వ తేది నుండి ఇప్పటివరకు 1.18 లక్షల మంది రైతులు 3.36 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేశారు. -మండలి ప్రశ్నోత్తరాలలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి తుమ్మల సమాధానం.

## నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

● నూతన సంవత్సరపు వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి 1:( సమయం న్యూస్ ) :** నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోరెవెన్యూ, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. రెవెన్యూ సంఘం, ఇతర అధికారుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి టి.ఎన్.జి.ఓ., టి.జి.ఓ., తహసిల్దార్ సంఘం, పంచాయతీ కార్యదర్శుల సంఘాలకు చెందిన సంఘాల క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన వివిధ వర్గాలకు చెందిన అధికారులు, సిబ్బంది నుంచి కలెక్టర్ కేవలం నోట్ బుక్స్, పెన్స్, చదువుకునే పిల్లలకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకున్నారు. ఖమ్మం బాల సదనంకు చెందిన పిల్లలు, ఎస్సి, బీసీ, మైనారిటీ గురుకులాల పిల్లలు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు సొంతంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ పరిశీలించి వారిని అభినందించారు. అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, చాంబర్ ఆఫ్ కామర్స్ కమీటీ, బ్రహ్మకుమారీలు, జూబ్లీ క్లబ్ కమిటీ, రైస్ మిల్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలప్రతినిధులు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికిమంచి జరగాలని, నూతనంగా ఎంపికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ పాలన బాగుండాలని, నూతన సంవత్సరంలో ఖమ్మం నగర వ్యాప్తంగా రోడ్డు పనులు, వివిధ అభివృద్ధి పనులు పూర్తి కావాలని, అభివృద్ధిలో దూసుకు పోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా సర్వతోముఖాభివృద్ధితో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ఆకాంక్షించారు.

# కేశవ్ నగర్ లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన

**మల్కాజి గిరి జనవరి2( సమయం న్యూస్). :** మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్, నేరేడ్మెట్ కేశవ్ నగర్ బస్తీలో పర్యటించడం జరిగినది. రెండు మూడు చిన్న సందులలో భూగర్భ డ్రైనేజ్ మరియు సిసి రోడ్డు వేయాల్సిందిగా స్థానికులు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అదే విధంగా వాటర్ వర్క్స్ సిబ్బందిని పిలిచి పాడై పోయిన మాన్ హెూల్స్ రిపేర్ చెయ్యాలని కోరారు. మాన్ హెూల్స్, పాత సేవరేజ్ లైన్స్ పని చెయ్యక పోవడం తో తరచూ డ్రైనేజ్ మీదకు పొంగుతోందని, వాటర్ వర్క్స్ అధికారులు డ్రైనేజీ బిళ్ళలు లేవంటున్నారని అన్నారు. వెంటనే నూతన డ్రైనేజ్ ప్రతిపాధనల కోసం కొలతలు తీసుకోవలని వాటర్ వర్క్స్ సిబ్బందికి సూచించారు. సీసీ రోడ్ల కోసం ఇచ్చిన వినతిపత్రం ఎస్. ఈ లక్ష్మణ్ గారికి అందించి ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని కోరడం జరిగింది. భూగర్భ డ్రైనేజీ కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని చెప్పి కొలతలు తీసుకోవడానికి సూపర్వైజర్ నాగార్జున కి అదే విధంగా జనరల్ మేనేజర్ సునీల్ గారికి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమం లో అంజయ్య, ఈశ్వర్, పవన్, అమర్, నందు యాదవ్, మురళి, మాధవ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# పాత నేరస్థుల కదలికలపై నిఘా పెట్టండి

**● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హైదరాబాద్ జనవరి2( సమయం న్యూస్).:** గతంలో చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగలపై నిఘా పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిసిఎస్ పోలీసులకు పిలుపునిచ్చారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సిటీ క్రైమ్ స్టేషన్ ను శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీల కోసం సిసి ఎస్ కు చేరుకున్న సిపికి అధికారులు పుష్పాగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించిన అనంతరం సీపీ పాత నేరస్తుల ఫోటోలను పరిశీంచి, స్టేషన్ రికార్డులను పరిశీలించి, చోరీల నివారణకు తీసుకుంటున్న చర్యలను సీపీ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, చోరీల నియంత్రణ కోసం చేపట్టాల్సిన ముందస్తూ చర్యలను అధికారులు సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ చోరీ కేసుల్లో జైలు కి తిరిగి విడుదలయిన నిందితుల సమాచారం సేకరించాలని, ఇతర రాష్ట్రాల్లో చోరీ కేసుల్లో పట్టుబడిన నిందితుల వివరాలను అందుబాటులో వుంచుకోవాలని సీపీ తెలియజేసారు. ఈ తనిఖీల్లో క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్లు రాఘవేందర్, రామక ృష్ణతో ఎస్. ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- ఎస్పీ డాక్టర్ వినీత్.
- ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు,
- బహిరంగ కార్యక్రమాలు, సభలు జిల్లాలో నిషేధం.



**నారాయణపేట, జనవరి,02(సమయం న్యూస్) :** శాంతి భద్రతల పరిరక్షణ ద ృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ జనవరి 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# అపార్ట్ మెంట్ ల నుండి తడి పొడి చెత్తను వేరుగా సేకరించేలా చూడాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- 33 వ డివిజన్ లో తడి పొడి చెత్త సేకరణ తీరు పరిశీలన....
- ప్లాస్టిక్ కు ప్రత్యామ్యయం గా బయో డిగ్రేబుల్ సంచులను వాడాలన్న కమిషనర్.

**వరంగల్ జనవరి 2( సమయం న్యూస్) :** నగరం లోని అపార్ట్ మెంట్ ల నుండి తడి పొడి చెత్తను వేరుగా సేకరించేలా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శుక్రవారం వరంగల్ నగర పరిధి 33 వ డివిజన్ పెరికవాడ ప్రాంతం తడి పొడి చెత్త ను వేరు గా అందిస్తున్న విధానాన్ని కమిషనర్ ప్రత్యక్షం గా పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ద్వారకామయి అపార్ట్మెంట్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నగరం లో అపార్ట్మెంట్ లలో తడి పొడి చెత్తను వేరుగా అందించడం పై ప్రత్యేక ద ృష్టి సారించాలని అధికారులకు సూచించిన కమిషనర్ ద్వారకామయి అపార్ట్మెంట్ ను పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని తడి పొడి చెత్తను వేరుగా అందించేలా చర్యలు చేపట్టాలని అపార్ట్మెంట్ లో సమూహాలుగా కుటుంబాలు నివాసం ఉంటాయని ఇక్కడినుండి చెత్త సేకరణ సులభం అవ్వడం తో పాటు బల్క్ గా లభిస్తుందని ప్రయోగాత్మకం గా ఇక్కడినుండే సేకరణ మొదలు పెట్టాలని, ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్యయం గా బయో డిగ్రేబుల్ సంచులు, కాగితపు సంచులు, బట్ట ,జ్యూట్ సంచులను వినియోగించాలని అన్నారు. చెత్తను వేరుగా అందించడం కోసం అపార్ట్మెంట్ వాసులు ప్రత్యేకం గా 4 డ్రమ్ములను ఏర్పాటు చేసుకోవడం హర్షణీయం అని ఇదే విధానాన్ని ఇతర అపార్ట్మెంట్ వాసులు అనుసరించేలా శానిటేషన్ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం ఇదే ప్రాంతం లో డ్రైన్ లో సిల్ట్ తీసే విధానాన్ని పరిశీలించిన కమిషనర్ డ్రైన్ లో లోతు (డెప్త్)వరకు సిల్ట్ తీసేలా చూడాలని డ్రైన్ జంక్షన్ లలో ప్లాస్టిక్ సంచులు బాటిల్స్ పేరుకు పోకుండా ఎప్పటికపుడు తొలగించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మ-ంష్కమల్ల అరుణ సుధాకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీను సానిటరీ ఇన్స్పెక్టర్ రాజు కమ్యూనిటీ ఆర్గనైజర్ సుజాత వావ్ ప్రతినిధి పవన్ ఆర్ పిలు తదితరులు పాల్గొన్నారు.

# కురిహినిశెట్టి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..



**కోస్గి మున్సిపల్(మం)జనవరి,02(సమయం న్యూస్) :** కురిహిని శెట్టి ( జంద్ర) సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కోస్గి పట్టణ కేంద్రంలోని స్థానిక నీలకంఠ స్వామి దేవాలయం ప్రాంగణంలో సంఘం అధ్యక్షుడు యెనుగుండ్ల బసన్న ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను సంఘం సభ్యులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘం లో కొనసాగుతున్న ప్రతి ఒక్కరు సంఘం అభివ ృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈకార్యక్రమ ంలో సంఘం ఉపాధ్యక్షులు యెనుగుండ్ల బుగ్గన్న ,ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ ,కోశాధికారి సత్యకుమార్,సహాయ కార్యదర్శి జెలీజె రాంబాబు, యువజన సంఘం అధ్యక్షుడు దోమ భారత్, శంకర్, శివ,రాఘవేందర్, మల్లికార్జున్ తదితరులున్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

**● అభ్యంతరాలు/క్లేయిమ్స్ కు ఈనెల 5వ తేదీ తుది గడువు**

**సంగారెడ్డి, జనవరి 02( సమయం న్యూస్). :** మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి గురువారం రాత్రి పట్టణ పరిధిలోని 38 వార్డులకు సంబంధించిన డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితాను మున్సిపల్ సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఇట్టి జాబితాను మున్సిపల్ కార్యాలయం లోనూ , సంబంధిత పోలింగ్ కేంద్రాల నోటీస్ బోర్డ్ లపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని సాధారణ ప్రజలు, నమోదైన ఓటర్లు తమ పేర్లు, చిరునామాలు, తదితర వివరాలను ఓటరు జాబితాలో పరిశీలించుకుని ఏవైనాఅభ్యంతరాలు,క్లెయిమ్స్,సూచనలు ఉన్నట్లయితే ఈనెల 5వ తేదీ లోపు తమ ఫిర్యాదులను సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నిబంధనల ప్రకారం నిర్దేశించిన గడువులోపు దాఖలు చేయాల్సిందిగా కమిషనర్ కోరారు. ఓటర్ల తుది జాబితా ఈ నెల 10వ తేదీన ప్రకటించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.సంగారెడ్డి మున్సిపాలిటి లోని 38 వార్డులలో మొత్తం 83,948 మంది ఓటర్లు ఉన్నారని,అందులో 41,719 మంది పురుషులు, 42,221 మంది మహిళలు, 8 మంది ఇతరులు ఉన్నారని కమిషనర్ తెలిపారు.

# గరిమెళ్ళపాడు HNTC ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**గరిమెళ్ళ పాడు జనవరి2( సమయం న్యూస్). :** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఈ రోజు (గురువారం) గరిమెళ్ళపాడు నర్సరీని సందర్శించారు. సుమారు 72 ఎకరాల్లో విస్తరించి ఉన్న గరిమెళ్ళపాడు %ఎచీజ% ను పూర్తిగా కలియతిరిగి పరిశీలించారు. గతంలో ఉన్న పాత భవనాలను ఒక్కొక్కటిగా నిశితంగా పరిశీలించారు. అలాగే ప్రస్తుతం నర్సరీలో ఉన్న మొక్కలు, గతంలో ఉన్న మొక్కలు, వివిధ విభాగాలు తదితర ప్రతి ప్రాంతాన్ని క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి, హార్టికల్చర్ సిబ్బంది రాజారామ్ నుండి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. తదనుగుణంగా గతంలో నర్సరీ ఏ విధంగా ఉండేదో, ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉందో సమీక్షించి, మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి అవసరమైన చర్యలపై ప్రణాళికలు రూపొందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒకప్పటిలాగా మళ్లీ పూర్వ వైభవం తీర్చిదిద్దేలా చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో చర్చించి ప్రణాళికలు రూపొందిస్తామని పేర్కొన్నారు.

# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య

**● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**వేముల పల్లిజనవరి 2,( సమయం న్యూస్).:** ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం క ృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండలం నీల్వాయి లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులు, వంటశాలను మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిషాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, భోజనశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహారం నాణ్యతలో ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి సారించాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు క ృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు గోదావరి నది హారతి : జిల్లా కలెక్టర్

**కొత్తగూడెం జనవరి 2( సమయం న్యూస్) :** భద్రాచలంలో నేడు తేది 03-01-2026 (పూరిమ, శనివారం) నాడు సాయంత్రం 5:30 గంటల నుండి భద్రాచల క్షేత్రంలో గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించబడుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు. మన దేశంలో నదులు ప్రజల జీవనానికి ఆధారంగా నిలిచి, నాగరికత అభివ ృద్ధికి మూలాధారంగా పనిచేశాయి. తరతరాలుగా నదులు ప్రజల జీవన విధానం, సంస్కృతి మరియు పర్యావరణంతో ముడిపడి ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అటువంటి నదుల్లో దక్షిణ భారతదేశంలో ప్రవహించే ప్రధాన నది గోదావరి. చరిత్రాత్మకంగా మరియు సాంస్కృతికంగా విశిష్టత కలిగిన గోదావరి నది తీరప్రాంతాలు అనేక సంప్రదాయాలు, కథనాలకు కేంద్రంగా నిలిచాయి. భద్రాచలం ప్రాంతం కూడా గోదావరి నదితో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉండి, కాలక్రమేణా ఒక ప్రముఖ సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక కేంద్రంగా అభివ ృద్ధి చెందింది. ముక్కోటి ఏకాదశి ర్వహించిన "ఏరు -- ది రివర్ ఫెస్టివల్" లో భాగంగా గత శనివారం నుండి గోదావరి నదికి నది హారతి కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నది హారతి కార్యక్రమాన్ని ఇకనుండి ప్రతి వారం భద్రాచలంలో నిర్వహించనున్నట్లు పౌరుల అభిప్రాయం మేరకు 03.01. 2026 రోజున మరియు వచ్చే ప్రతి శనివారం నిర్వహించాలని పేర్కొన్నారుభద్రాచలం ప్రాంతంలో ప్రవహించే గోదావరి నది ఔన్నత్యాన్ని ప్రజలకు మరింతగా తెలియజేయడంతో పాటు, నది ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రజలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, గోదావరి నది సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## నూతన సంవత్సరముగా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పూడూర్ ఎమ్మార్వో విజయకుమార్



**పూడూర్, జనవరి,02(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా నూతన సంవత్సర వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్,డి ఆర్ ఓ,డీపీఆర్ఓ,ఆర్డీఓ,మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఐడిఓసి కు కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పూడూర్ తహేసిల్దార్ బి.విజయ్ కుమార్.

## సావిత్రి జయంతిగా రక్తదాన శిబిరం.. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిప్యూటీ మేయర్..



**హైదరాబాద్, జనవరి 02:( సమయం న్యూస్) :** నరపరాజు సావిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, స్వర్గీయ నరపరాజు సావిత్రి గారి 62వ జయంతి సందర్భంగా ఆమె స్మృతికి అంకితంగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా గౌరవనీయులైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి గారు మరియు టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతె శోభన్ రెడ్డి గారు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వారు రక్తదానం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ, రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు. సమాజ హితానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచందంగా రక్తదానం చేసిన దాతలను అతిథులు అభినందించి, వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని నరపరాజు సావిత్రి ఫౌండేషన్ ప్రతినిధులు సమన్వయంతో నిర్వహించగా, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



**హైదరాబాద్, జనవరి 02(సమయం న్యూస్) :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి, కామారెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి,ఎదురు గట్ల సంపత్ గౌడ్, రామిడి వెంకట్ రెడ్డి శుక్రవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారిని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి, కామా రెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎదురుగట్ల సంపత్ గౌడ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈరోజు నగరం లోని జాగృతి ప్రదాన కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కవితక్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చము అందజేశి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు, సంస్థాగతంగా బలోపేతం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇతర జాగృతి నాయకులు బాబురావు,చీమల రమేశ్, చదలవాడ విషుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం పోలీస్ స్టేషన్ తరలింపు ఆపాలి

**- డీజీపీకి ఎమ్మెల్సీ అంజి రెడ్డి, బీజేపీ నాయకుల వినతి**



**పటాన్ చెరు,జిన్నారం,జనవరి 2(సమయం న్యూస్):** బొల్లారం జిహెచ్ఎంసి డివిజన్ 272 పరిధిలోని పోలీస్ స్టేషన్ను అమీన్పూర్కు తరలించే ప్రతిపాదనను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, ఎమ్మెల్సీ అంజి రెడ్డి మరియు బొల్లారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆనంద్ కృషారెడ్డి లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)కి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ, బొల్లారం ప్రాంత ప్రజల భద్రత, సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత పోలీస్ స్టేషన్ను బొల్లారంలోనే కొనసాగించాలని కోరారు. పోలీస్ స్టేషన్ను అమీన్పూర్కు తరలిస్తే స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు పోలీస్ సేవలు పొందడంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. అలాగే ఇది శాంతిభద్రతల పర్యవేక్షణపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని పోలీస్ స్టేషన్ తరలింపు నిరయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, బొల్లారం పోలీస్ స్టేషన్ను యథావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు వారు తెలిపారు. ఈ వినతిపై స్పందించిన డీజీపీ గారు, బొల్లారం పోలీస్ స్టేషన్ను యథావిధిగా కొనసాగిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. డీజీపీని కలిసిన వారిలో టి. రవీందర్ రెడ్డి, భరత్ చారి, శ్రీకాంత్, యశ్వంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి

- సైన్స్ అంటే నాకు చాలా ఇష్టం.
- ఇన్ ఛార్జీ కలెక్టర్ గా ఇక్కడికి రావడం అదృష్టం.
- జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్.



**నారాయణపేట మండలం, జనవరి,02(సమయం న్యూస్)**

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని, ఇలాంటి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలతో వారి ప్రతిభ కనబడుతుందని నారాయణ పేట జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. తనకు సైన్స్ అంటే చాలా ఇష్టం అని, అలాగని మిగతా సబ్జెక్టులు ఇష్టం లేదని కాదు అని అన్నారు. తాను ఓ ఇంజినీర్ అని ఆయన తెలిపారు .జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణ పేట మండలంలోని జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ( సైన్స్ ఫేర్) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫేర్ ను ప్రారంభించారు. ఈ ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా ఉన్న తనకు నారాయణపేట జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ గా అదనపు బాధ్యతలు ఇచ్చారని, ఈ రోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు .ఇలాంటి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. తనకూ ప్రయోగాలు చేయడం చిన్నప్పటి నుంచి అలవాటు అని, చిన్నపుడు తమ ఇంట్లో ఒక ఎలక్ట్రీషియన్ స్విచ్ బోర్డు కనెక్షన్ ఇవ్వడం చూసి తాను స్విచ్ బోర్డు రిపేర్ చేశానని, కానీ అప్పుడు బోర్డ్ మొత్తం కాలిపోయిందని చెప్పారు. చిన్నప్పటి నుంచి చిన్న చిన్న ప్రయోగాలు చేస్తుండాలని, ఫెయిల్ అయినా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాటిల్ కి రంధ్రాలు పెట్టి నీళ్ళు ఎంత శాతం బయటికి వెళ్తాయో పరీక్షించాలన్నారు. చదువు పరంగా విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతి, సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యా ర్థులు ఎక్కువ సమయం తరగతి గదుల్లో గడపాలని ఆయన సూచించారు. జిల్లాకు చెందిన విద్యార్థులు ఎక్కడో శ్రీహరి కోటకు వెళ్లాల్సిన అవసరం లేదని, మన జిల్లా (కొడంగల్ నియోజకవర్గం)లోని కోస్గిలోనే వచ్చే విద్యా సంవత్సరం లోపు బిర్లా ప్లానిటోరియం ఏర్పాటు అవుతుందని, అలాగే దౌల్తాబాద్ లో సైన్స్ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తు అంతా మీదే అని, తల్లిదండ్రుల కల నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో డ్రగ్స్ ప్రభావం ఉందని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. జీడీపీ ప్రకారం మన దేశం నాలుగో స్థానంలో ఉందని, ఇంకా మెరుగు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు మంచి జ్ఞానం ఇవ్వడం మా బాధ్యత అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు గురువులకు గౌరవం ఇవ్వాలన్నారు. నిత్య జీవితంలో సైన్స్ ఒక భాగం. జాతీయ సైన్స్ ఫిక్షన్ దినోత్సవం రోజున జిల్లాలో ఇంతటి గొప్ప కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలన్నారు. కామారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ లోనూ ప్రతిభ చాటాలని విద్యార్థులకు సూచించారు. ఇండియా, చైనా దేశాలలో రోబో ద్వారా సేవలు పొందడం జరుగుతోందని, కరోనా సమయంలో రోబోల చేత మందులు పంపించిన ఘనత కూడా ఉందని ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తెలిపారు. ఫిక్షన్ డెవలప్ త్రూ సైన్స్ అని చెబుతూ ఇలాంటి సైన్స్ ఫేర్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. ప్రస్తుత సమాజంలో సైన్స్ ముఖ్యం అని, సైన్స్ లేనిదే జీవితం లేదు అని ట్రైనీ కలెక్టర్ స్పష్టం చేశారు. దక్షిణ భారత స్థాయితో పాటు జాతీయ అంతర్జాతీయ స్థాయి సైన్స్ ఫేర్ లలోనూ ప్రతిభ చాటి ప్రపంచానికి మనమేంటో చూపించాలన్నారు. బావి భారత శాస్త్రవేత్తలుగా జిల్లా విద్యార్థులు ఎదిగి నోబెల్ బహుమతి సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ఆకాంక్షించారు. అంతకు ముందు రోడ్డు భద్రత మాసోత్సవాలు - 2026 పోస్టర్లను ఆర్టీవో మేఘా గాంధీతో కలిసి ఇన్ ఛార్జీ కలెక్టర్, అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రహదారి భద్రత నియమాలు పాటిస్తామని అందరూ సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ తో కలిసి ఇన్స్ ఫైర్ అవార్డ్స్ - 2024- 25 కు సంబంధించిన ప్రదర్శనలను ప్రారంభించారు. సౌర సైకిల్, బజ్ వైర్, అంబులెన్స్ లైన్ క్లియర్, ఆటోమేటిక్ ఇంజన్ లాకింగ్ సిస్టం, ఫ్లడ్ ప్రొటెక్ట్ హెూమ్, స్మార్ట్ షూ, సీలింగ్ డస్ట్ క్యాచర్ విత్ అంబ్రెల్లా, ఆటోమేటిక్ ఫాగ్ మేకర్ మిషన్, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, రి ఫారెస్టేషన్ విత్ డ్రోన్, పచ్చిరొట్టెల ఎరువులు, సూక్ష్మ జీవ నాశని - కలుపు మొక్కల తీసివేత ప్రయోగాలను కలెక్టర్ ప్రతీక్ జైన్ తిలకించి విద్యార్థులను అభినందించారు. డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, ఎంపీపీ శివారెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, ఆర్టీవో నెంబర్ పోషల్ రాజేష్ , ఏం ఓ వో విద్యాసాగర్, సీఎంఓ రాజేంద్ర కుమార్, ఎంఈఓలు బాలాజీ, ఆంజనేయులు, కృషారెడ్డి, వెంకటయ్య, మధ్యాహ్న భోజన పథకం సమన్వయకర్త యాదయ్య శెట్టి, ప్రవేట్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. సుదర్శన్ రెడ్డి, ట్రెస్మా రాష్ట్ర కార్యదర్శి రాజేష్ కుమార్, తపస్, పి ఆర్ టి యు సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిల్లాకు చెందిన జీ హెచ్ ఎంలు పాల్గొన్నారు

# ప్రజా భద్రతపై నిర్లక్ష్యం తగదు

- బి ఆర్ యస్ నాయకులు కోలన్ బాల్ రెడ్డి
- బొల్లారం పోలీస్ స్టేషన్ విలీనాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ ధర్నా



**పటాన్ చెరు, జిన్నారం,జనవరి 2(సమయం న్యూస్):** ప్రజా భద్రతపై నిర్లక్ష్యం తగదని జిన్నారం మాజీ జెడ్పీటీసీ, బి ఆర్ యస్ నాయకులు కోలన్ బాల్ రెడ్డి అన్నారు. బొల్లారం జిఎచ్ఎంసి డివిజన్--272 పరిధిలోని గాంధీ బొమ్మ సమీపంలో బొల్లారం పోలీస్ స్టేషన్ను ఎత్తివేసి అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం భారీగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా భద్రతను పక్కనపెట్టి ప్రభుత్వం తీసుకున్న ఈ నిరయం ప్రజావిరోధకమని విమర్శించారు. 40 సంవత్సరాలకు పైబడిన చరిత్ర కలిగిన బొల్లారం పోలీస్ స్టేషన్ను రాజకీయ ఉద్దేశాలతో తొలగించడం అన్యాయమని ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, పరిశ్రమలు, కార్మికులు, వలస కుటుంబాల రక్షణ కోసం పోలీస్ మౌలిక వసతులు విస్తరించామని గుర్తు చేశారు. బొల్లారం పరిధిలో సుమారు 25 కాలనీలు, 70 వేల జనాభా, 350కు పైగా పరిశ్రమలు ఉన్నాయని, ఇటువంటి కీలకమైన పారిశ్రామిక ప్రాంతాన్ని పోలీస్ స్టేషన్ లేకుండా చేయడం వల్ల నేరాలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతం ప్రతి పోలీస్ సంబంధిత పనికీ అమీన్పూర్కు వెళ్లాల్సి రావడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రత్యేకంగా 80 శాతానికి పైగా వలస కుటుంబాలు నివసిస్తున్న బొల్లారంలో, ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో ఉండటంతో, పోలీస్ స్టేషన్ తొలగింపు వారి భద్రతపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని అన్నారు. ఇది కేవలం పరిపాలనా నిరయం కాదని, ప్రజల రక్షణను నిర్వీర్యం చేసే ప్రమాదకర చర్యగా అభివరించారు. ప్రభుత్వం వెంటనే ఈ నిరయాన్ని వెనక్కి తీసుకొని ఐడిఏ బొల్లారం పరిధిలో పోలీస్ స్టేషన్ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## యువత అన్నిరంగాల్లో రాణించాలి

**- డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి**

**- ఘనంగా జర్నలిస్ట్ భాను జన్మదిన వేడుకలు**



**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 2 :** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం యువ జర్నలిస్ట్ భాను జన్మదినం సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన భాను ఈ సందర్భంగా ఆంక్ష రెడ్డి జర్నలిస్ట్ భానుకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని యువ జర్నలిస్ట్ భాను జర్నలిస్ట్ గా విశేష సేవలు అందిస్తున్నారని, ఆ వృత్తిలో కొత్త గా వస్తున్న మార్పులకు అనుగుణంగా పని చేయాలని కోరుతూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్ట్ లు ఉంటారని వారి కృషి అభినందనీయం అని అన్నారు ఈ కార్యక్రమంలో జకీర్ షరీఫ్, బబ్బూరి నరేష్ గౌడ్,కొండ రెడ్డి,సమీర్, అఫ్రోస్,ఫైజల్ తదితరులు పాల్గొన్నారు

## విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం..

- నేత్ర వైద్యులు భాస్కర్ గౌడ్




**కోస్గి మున్సిపల్(మం)జనవరి,02(సమయం న్యూస్) :** కోస్గి లయన్స్ క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైనట్లు నేత్ర వైద్యులు భాస్కర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం కోస్గి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర శిభిరానికి మండల పరిధిలోని సుమారు 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 25 మందికి కంటి శుక్లాల లోపాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీరికి ఉచిత ఆపరేషన్ల కొరకు పాలమూరు లోని రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ కోస్గి అధ్యక్షులు మహేందర్ గౌడ్,మాజీ అధ్యక్షులు పూరచంద్రాయాదవ్,కోశాధికారి బెజ్జ వెంకట్ రాములు,మాజీ లయన్ సభ్యులు వెన్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్. ఎస్. ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ గుర్మిట్కల్ చిట్టెమ్మ
- కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.ఎస్.చెర్మెన్ డాక్టర్ .బి.శ్రీనివాస్ రెడ్డి




**బొంరస్ పేట మండలం, జనవరి,02(సమయం న్యూస్) :** ఎన్.ఎస్. యూనిట్ -1 మరియు యూనిట్-2 ల సంయుక్త ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం శుక్రవారం బొంరస్ పేట మండలంలోని రేగడి మైల్వార్ గ్రామంలో ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఎన్. ఎస్. ఎస్ చైర్మన్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఏ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల దశనుండే సేవాభావాన్ని అలవర్చుకోవడానికి, సమాజ అధ్యయనానికి, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసానికి ఎన్. ఎస్. ఎస్ ఒక చక్కని వేదిక అన్నారు. ఈ శిబిరంలో భాగంగా వాలంటీర్లు గ్రామంలో పచ్చదనం - పరిశుభ్రత, మూఢ నమ్మకాలు, అంటరానితనం, మాతా -శిశు ఆరోగ్యం, పెంపుడు జంతువుల ఆరోగ్యం, మద్యపానం, ధూమపానం వల్ల కలిగే అనర్థాలు, బాలకార్మిక వ్యవస్థ నిషేధం, ఆర్థిక అక్షరాస్యత, స్వయం సహాయక సంఘాల ఆవశ్య కత, వయోజన విద్య,స్కూల్ డ్రాప్ అవుట్స్ ,ఓటరు అవగాహన,ప్రభుత్వ పథకాలపై అవగాహన ,వంటి అంశాలపై వాలంటీర్లు వారం రోజుల ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. తమ గ్రామాన్ని ఎన్నుకోవడం ఎంతో సంతోష దాయకమని, శిబిరానికి తమ వంతు సహాయ సహకారమందిస్తామని గ్రామ సర్పంచ్ గుర్మిట్కల్ చిట్టెమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి చంద్రప్ప, పంచాయతీ సెక్రటరీ నాగరాజు ,ప్రధానోపాధ్యాయులు రతన్ రాజు, మల్లేశం,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. ఆర్. శ్రీనివాస్, డా. ఇ. సోమ్లా, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, గ్రామస్థులు మరియు ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఇసుక దళారులకు ప్రభుత్వం చెక్

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ జనవరి2( సమయం న్యూస్).:** ప్రజలకు సరసమైన ధరలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడానికి సాండ్ బజార్ ఏర్పాటుమెదక్ జిల్లా కేంద్రంలో సాండ్ బజా ర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం, సరసమైన ధరలకు ఇసుక అందించడం, మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో మెదక్ నియోజకవర్గానికి సంబంధించిన సాండ్ బజార్ ను మెదక్ మార్కెట్ కమిటీ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారుమెదక్ సాండ్ బజార్ ఏర్పాటుపై ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మెదక్ నియోజ కవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరం అయ్యే ఇసుక సమస్య తీరినట్లేనన్నారు. టన్ను ఇసుక 12వందలు చెల్లించాలని, ఇసుక కావాల్సిన వారు 155242కి టోల్ ఫ్రీ నెంబర్ కి సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మాట్లాడుతూ అతి త్వరలో కమర్షియల్ ప్రైవేటు గవర్నమెంట్ పనులకు ఇసుక తీసుకోవచ్చు అన్నారు ఇసుక అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు, ఈరోజు ఇందిరమ్మండ్ల కోసం ఈ సాండ్ బజార్లో 1100 మెట్రిక్ టన్నుల ఇసుక అందు బాటులో ఉందని, తెలిపారు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కోసం టన్ను దర 1200 రూపాయలు చొప్పున నాలుగు టన్నులు ట్రాక్టర్లకు ఇస్తామన్నారు ఇసుక అక్రమ రవాణా లకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట చర్యలు తీసుకు ంటున్నామన్నారు మెట్రిక్ టన్ను1600 రూపాయలతో ప్రభుత్వ పనుల కోసం వెబ్సైట్లో అందు బాటులోకి తెస్తామన్నారు లబ్ధిదారులు బ్లాకులో 2000 రూపాయలు కొంటున్న ఇసుక సాండ్ బజార్లో కేవలం1200 రూపాయలకు మెట్రిక్ టన్ను దొరుకుతుం దన్నారు ప్రతి ఒక్కరూ టీజీ సాండ్ వెబ్సైట్లో బుక్ చేసుకోవా లన్నారు .లక్ష రూపాయలు చేసే ఇసుక కేవలం 50 వేల రూపాయలకే సాండ్ బజార్లో దొరుకుతుం దని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ వివరించారు మెదక్ ఆర్డీవో రమాదేవి, ఏ.డి మైన్స్ సంజయ్ కుమార్, పిడి హౌసింగ్ మాణిక్యం తాసిల్దార్ లక్ష్మణ బాబు, మైనింగ్ ప్రాజెక్టు ఆఫీసర్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## యూరియా నిల్వలపై నిరంతర పర్యవేక్షణ

- ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




**సంగారెడ్డి ,జనవరి 02( సమయం న్యూస్).** జిల్లాలో యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఆయిల్ ఫామ్ సాగులో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలమైన వాతావరణం కలిగి ఉందని పేర్కొన్నారు . 2025%--%26 సంవత్సరానికి గాను జిల్లాకు 3,750 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యంగా నిరయించగా, ఇప్పటివరకు 1225 ఎకరాల్లో సాగు పూర్తయిందన్నారు. మిగిలిన లక్ష్యాన్ని సాధించేందుకు రైతులను మరింతగా ప్రోత్సహించాలని మండల వ్యవసాయాధికారులకు ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు రైతులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు . మండలాల వారీగా గోద్రెజ్ అగ్రోవేట్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి, సకాలంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని, ప్రస్తుతం ఎలాంటి కొరత లేదని తెలిపారు. యూరియా అమ్మకపు కేంద్రాలను మరింత పెంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రద్దీ లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా స్టాక్ అయిపోక ముందే , ముందస్తుగా ఇండెంట్ పెట్టి సరఫరా తెప్పించుకోవాలన్నారు. పీఏసీఎస్తో పాటు ప్రైవేట్ షాపుల్లో కూడా యూరియా కొనుగోలు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. విక్రయ కేంద్రాల్లో ఆన్లైన్, ఆఫ్లైన్ రికార్డులను తప్పనిసరిగా పరిశీలించాలని, ప్రతిరోజూ క్లోజింగ్ బ్యాలెన్స్ వివరాలు సమర్పించాలనిమండల వ్యవసాయాధికారులను ఆదేశించారు. రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని సూచించారు. అలాగే ఫెర్టిలైజర్ షాపులపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, ముందుగా వచ్చిన యూరియా స్టాక్ను పారదర్శకంగా రైతులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావు, గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ జనరల్ మేనేజర్ స్వీటీ తో పాటు ఉద్యానవన శాఖ, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వూషూ క్రీడా పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ జనవరి2( సమయం న్యూస్).:** వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన వూషు ఫెడరేషన్ కప్ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అభినందించారు. విద్యార్థులకు పతకాలను అందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.కాగా విద్యార్థులు నర్వాడే రుద్ర, అబ్దుల్ రహ్మాన్, గోరా ఆనన్య లు, డిసెంబర్ 24 నుండి 30వ తేదీ వరకు ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో, వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన వూషు ఫెడరేషన్ కప్ క్రీడా పోటీలలో కాంస్య పతకాలు సాధించారుఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు: ఎస్సై వెంకటేశ్వర్లు.

- జిల్లాఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు




**నారాయణపేట, జనవరి,02 (సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.శుక్రవారం నారా యణ పేట బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలలో, బ్యాంకు ల వద్ద నారాయణపేట పోలీసులు నరసింహ అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్ప దంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరిపోల్చారు.పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కన్నెకల్ ప్రభుత్వ పాఠశాలలో దాతల సాయంతో స్పోర్ట్స్ డ్రెస్సులు, ఐడి కార్డ్స్ పంపిణి



**మిర్యాలగూడ/మాడుగులపల్లి, జనవరి 2(సమయం న్యూస్) :** మాడుగులపల్లి మండలం కన్నెకల్ గ్రామంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో దాతల సాయంతో శుక్రవారం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, ఐడి కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ పంపిణీ సందర్భంగా ఎంపీడీఓ వంశీదర్,స్థానిక సర్పంచ్ సగ్రాల నాగరాజు,పాఠశాల హెడ్ మాస్టర్ కార్లే డ్రెస్ దాతలు ఏ.ఏ.పీ.సీ మహిళా అధ్యక్షురాలు మారేపల్లి లక్ష్మి, బొప్పని సంజీవయ్య(రైటర్డ్ హెడ్ మాస్టర్),ఐడి కార్డు దాత రహుపుద్దీన్ (ఎంపీపీస్ గారేకొండపాలెం)పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు మారుతున్న కాలంలో ప్రతి వక్క విద్యార్థికి స్వయ రక్షణ ఎంతో ఎంతో అవసరమని ముఖ్యంగా అమ్మాయిలకు ఎంతో అవసరమని అందుకనే భారత ప్రభుత్వం ప్రతి వక్క పాఠశాలలో సెల్ూడిఫెన్స్ ప్రోగ్రాం ప్రవేశ పెట్టిందని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు శిక్షణ పొందే సమయంలో వారికీ ఒక డ్రెస్ కోడ్ ఉంటే బాగుంటుంది అనే ఉద్దేశం తో దాతల సాయంతో డ్రెస్సులు పంపిణి చేయడం జరుగుతుంది అని స్కూల్ యాజమాన్యం అన్నారు. అనంతరం పాల్గొన్న దాతలకు, ఎంపీడీఓకు, సర్పంచ్ కు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి నాగమణి స్కూల్ యాజమాన్యం పుట్టల శ్యామ్ కుమార్, యుగంధర్ పీయిటి, మల్లయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్ల పంపిణీ చేసిన యువ నాయకుడు



**మిర్యాలగూడ/మాడుగులపల్లి, జనవరి 2(సమయం న్యూస్) :** మండలంలోని భీమనపల్లి, చర్లగూడెం గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు,నోట్ బుక్స్ లను యువ నాయకుడు నంద్యాల శ్రీనివాస్ పంపిణీ చేశాడు.ఈ సందరరేగా శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా వృధా ఖర్చు చేయకుండా విద్యార్థిని, విద్యార్థులకు వారికి అవసరమయ్యే సా మాగ్రిని బహుపించామని తెలిపారు,అదేవిధంగా విద్యార్థులు గురువులు బోధించే పాఠాలను విని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు .నంద్యాల జానీ,రాజేష్, ప్రవీణ్,జయంత్ అభిలాష్,రాజకుమార్,పవన్విద్యార్థులు పాల్గొన్నారు.


## పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం ప్రణాళిక పై సమీక్షించిన కలెక్టర్



**నారాయణపేట, జనవరి,02(సమయం న్యూస్) :** పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం ప్రణాళిక ను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష జరిపారు. సహజ సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించడం, రైతుల ఆదాయాలు మరియు గ్రామీణ జీవనోపాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే ఆ పథకం ఉదేశ్యం అని ఆయన తెలిపారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబంధిత శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన రూపొందించిన ప్రణాళిక- అమలు తీరు గురించి ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పంటల సాగు విస్తీరం, పండించే వివిధ పంటల వివరాలు అధికారుల ద్వారా తెలుసుకున్నారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న పథకాలతో పాటు పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం లో భాగంగా కొత్త వాటిని అమలు చేయాల్సి ఉంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ తెలిపారు. ఈ నెల 3, 4 వ తేదీల్లో పథకం ప్రణాళిక, అమలు గురించి సమీక్ష నిర్వహించేందుకు సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ ఐ. ఏ.ఎస్. నారాయణ పేట పర్యటన కు విచ్చేయుచున్నారని, 3 న జిల్లా కలెక్టరేట్ లో కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించి, 4 వ తేదీన క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారని, అందుకు సంబంధించి సభ్యులు అన్ని వివరాలు, నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఇన్ ఛార్జీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, పథకం నోడల్ అధికారి సాయిబాబా, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, నీటి పారుదల శాఖ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి, డీపీ ఆర్ ఓ రషీద్ పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తు కాలిన ఇల్లు.

- బాధితులకు న్యాయం చేయాలంటూ గ్రామస్తుల విన్నపం..



**కోస్గి మున్సిపల్, జనవరి,02(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కోస్గి మున్సిపల్ పరిధిలోని సంపల్లి లో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పు అంటుకుని తీవ్ర నష్టం వాటిల్లింది.గ్రామానికి చెందిన కథల మొగులయ్య సత్యమ్మ దంపతులకు చెందిన ఇంట్లో నుండి ఒక్కసారిగా మంటలు రావడంతో ఇల్లు పూర్తిగా మంటలకు ఆహుతి అయింది.ప్రతిరోజు దంపతులిద్దరూ కూలి పనులకు వెళ్లిన సమయంలో ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న 2లక్షల నగదు, నిత్యవసర సరుకులు, బట్టలు మంటల్లో కాలి బుడిదైందని మొగులయ్య వాపోతున్నారు.ప్రమాదం సమయంలో గ్రామస్తులు కొంత మేరకు మంటలను అదుపు చేసిన కొడంగల్ ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే సంపల్లికి చేరుకున్న ఫైర్ ఇంజన్ మంటలను పూర్తిగా అదుపు చేసింది.ఇంట్లో సిలిండర్ ఉన్న ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదని,లేకుంటే తీవ్ర నష్టం వాటిల్లేదని గ్రామస్తులు తెలిపారు. ప్రమాద సమయంలో స్పందించిన కోస్గి ఎస్సై ను గ్రామస్తులు అభినందించారు. ప్రమాదంలో నష్టం జరగడంతో బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## సిఐ రవికుమార్ ను కలిసిన సర్పంచ్ లు



**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 2 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ సిఐ రవికుమార్ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసిన గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్కుల శివారెడ్డి, సర్పంచ్ నక్కీర్త గోపాల్, సర్పంచ్ వెంకట్ రెడ్డి, సర్పంచ్ చెన్నారెడ్డి, సర్పంచ్ సులోచన మల్లేశం ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గజ్వేల్ సిఐ రవికుమార్ ను మర్యాద కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు

## నార్నూర్ అభివృద్ధికి నిధులు సద్వినియోగం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**నార్నూర్ జనవరి2( సమయం న్యూస్). :** నీతి ఆయోగ్ డేటా ర్యాంకింగ్స్‌లో దేశవ్యాప్తంగా 4వ స్థానం, దక్షిణ భారతదేశంలో 1వ స్థానం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన నార్నూర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 1.5 కోట్ల రివార్డ్ గ్రాంట్‌ను సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.

నిధుల వినియోగంపై శుక్రవారం కలెక్టరేట్ సవవేశ మందిరంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నార్నూర్ సాధించిన ఈ విజయం మొత్తం జిల్లాకే గర్వకారణమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ప్రజల మౌలిక అవసరాలను తీర్చేలా, తక్షణ ప్రయోజనం కలిగించే అభివృద్ధి పనులకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తాత్కాలిక పనులకు కాకుండా గ్రామానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. విద్య, ఆరోగ్యం, తాగునీటి సరఫరా వంటి రంగాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత ఉండాలని స్పష్టం చేశారు. ఈ నిధులతో చేపట్టే ప్రతి పని ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. అన్ని శాఖల నుండి వచ్చిన ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి, ఒక సమగ్ర ప్రాజెక్ట్ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిపాదనలను ప్రభుత్వ ఆమోదం కోసం పంపించనున్నట్లు తెలిపారు. ఆమోదం లభించిన వెంటనే పనులను ప్రారంభించి, నిరీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష, వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల రవాణా శాఖ అధికారులు తనిఖీలు.



**కరీంనగర్ జనవరి2( సమయం న్యూస్).:** కరీంనగర్ జిల్లా ఉప రవాణాశాఖ అధికారి పి.పురుషోత్తం గారి ప్రత్యక్ష పర్యవేక్షణ లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు 2026 కు సంబంధించిన రెండవ రోజు కార్యక్రమం కరీం నగర్ పట్టణ బస్ స్టాండ్ చౌరస్తాలో జరిగినది. ఈ కార్య కార్యక్రమం లో భాగం గా ఏభై వాహనాల ను తనిఖీ చేయగా అందులో, 35 కార్ల డ్రైవర్లు సీట్ బెల్ట్ లను ధరించకపోవడం గమనార్హం . కారు ప్రమాదాల్లో సీటు బెల్ట్ ధరించనందుననే అధిక శాతం మంది డ్రైవర్లు మరణిస్తున్నందున వాహనాల డ్రైవర్ల కు సీటు బెల్టు ధరించడం పై అవగాహన కలిగించడం తో పాటు పువ్వుల ను ఇచ్చి చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి.టి.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి, యమ్.వి.ఐ రవికుమార్, ఏ.యమ్.వి.ఐ హరిత లతో పాటు రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ నీలం సంపత్ రవాణాశాఖ సిబ్బంది మరియు ట్రాఫిక్ పోలీస్ యస్.ఐ .ఆఫ్ పోలీస్ ప్రసాద్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 2.05 లక్షల విలువ గల గుట్కా ప్యాకెట్ల పట్టివేత: టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణపేట, జనవరి,02(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్రంలో మణికంత శెట్టి అనే వ్యక్తి చెందిన ఇంట్లో ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ద, గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచినందున నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి గుట్కా ప్యాకెట్లను పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించగా అట్టి గుట్కా ప్యాకెట్ల విలువ 2,05,025/- రూపాయలు ఉంటుందని వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచిన, అమ్మిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులను తయారు చేయాలి

- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు



**మెదక్ జనవరి2( సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో విద్యలో మెదక్ జిల్లాను మొదటి స్థానంలో ఉండాలిశాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు 11 కోట్ల రూపాయలతో నూతన డైట్ కళాశాల భవనానికి భూమి పూజమెదక్ జిల్లా హవేల్ ఘనపూర్ మండలంలోని డైట్ కళాశాల వద్ద నూతన డైట్ కళాశాల భవనానికి హాస్టల్ మెస్ లకు స్థానిక ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు ,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావులు భూమి పూజ చేశారు. ఈ సందరరేగా మెదక్ ఎంపీ మాధవని రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో నాణ్యమైన ఉపాధ్యాయులను తయారుచేసి సమాజానికి అందించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఉపాధ్యాయ వృత్తి వల్ల సమాజాన్ని మార్చే శక్తి ఉంటుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి కల్లా నూతన భవన నిర్మాణం జరిగి తరగతులు మొదలు కావాలని తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ లో మాట్లాడుతూ మెదక్ జిల్లా లో 11 కోట్ల రూపాయల తో నూతన డైట్ కళాశాల భవనానికి భూమి చేయడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా ను విద్యలో మొదటి స్థానంలో ఉంచుతామన్నారు. చదువుకోవడం వల్లనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, చదువుకోవడం వల్ల మానవ వికాస జరుగుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ డైట్ కళాశాల ఉపాధ్యాయలను తయారు చేసే కారానా కావాలన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి నూతన భవనాన్ని అందించే ప్రణాళికలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో. మెదక్ ఆర్డీవో రమాదేవి.డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాధా కిషన్, హవేలీ ఘన్పూర్ సర్పంచ్. సాయిలు, , సంబంధిత ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# జీహెచ్ఎంసీ సమగ్రాభివృద్ధికి పునరుత్తేజంతో పనిచేయాలి

- అధికారులు, ఉద్యోగులతో మేయర్ , డిప్యూటీ మేయర్
- మేయర్ , డిప్యూటీ మేయర్ లకు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు,ఉద్యోగులు




**హైదరాబాద్ జనవరి2(సమయం న్యూస్).:** ఆంగ్ల నూతన సంవత్సర ను పురస్కరించుకుని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి లకు కార్పొరేటర్ లు, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ లు , జోనల్ కమిషనర్ లు , విభాగాల అధిపతులు, ఉద్యోగులు , సిబ్బంది జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతిగా అధికారులు,ఉద్యోగులకు మేయర్ , డిప్యూటీ మేయర్ లు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ , డిప్యూటీ మేయర్ లు మాట్లాడుతూ.... కొత్త సంవత్సరంలో స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో జీహెచ్ఎంసీ సమగ్రాభివృద్ధికి పునరుత్తేజంతో అధికారులు, ఉద్యోగులు పనిచేయాలనీ చెప్పారు.

# పాఠశాల కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**దుబ్బాక జనవరి 2(సమయం న్యూస్).:** దుబ్బాక మండలం లచ్చపేట గ్రామంలోని తెలంగాణ మెడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియ నుక్షేత్రస్థాయిలో పరిశీలించారు. వంట గదిలో అన్నం, వంకాయ కూర, పప్పు చారు, గుడ్డు వండినట్లుగా వంట సిబ్బంది తెలపగా అన్నింటిని తనికి చేశారు. పప్పు చారు నాణ్యతగా లేదని కూర అందరికీ సరిపోతదా అని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరైన 373 మంది విద్యారులకు సరిపడినంత వండాలి స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేశారు. రోజు వారిగా విద్యార్థుల హాజరు ప్రకారం స్టాక్ రిజిస్టర్ రాయకుండా ఏదో మొక్కుబడిగా రాసినట్లుగా గమనించి ప్రిన్సిపల్ పైన మండిపడ్డారు. విద్యార్థుల పౌష్టికాహారం అందించకుండా మీకు నచ్చిన విధంగా వంట చేసి విద్యార్థులకు పెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. స్వయంగా విద్యార్థులకు కూర వడ్డించారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ కొలత ప్రకారం ప్రతి విద్యార్థికి ఆహారం సరిపోయే విధంగా రుచికరంగా వండాలని ప్రిన్సిపల్ మరియు వంట సిబ్బందిని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ సరిగ్గా రాయనందున, ఆహార పదార్థాలు విద్యార్థులకు సరిపడినంత వండలేదని ప్రిన్సిపల్ బుచ్చిబాబు పై యాక్షన్ తీసుకోవాలని డిఈఓకీ ఫోన్ ద్వారా ఆదేశించారు.తెలంగాణ మెడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల పక్కన గల ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కామన్ డైట్ మెనూ ప్రకారం వండలేదని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెను ప్రకారం పెట్టకుండా ఏం చేస్తున్నావ్ అంటూ హాస్టల్ వార్డెన్ కవిత పైన మండిపడ్డారు. ఉదయం టిఫిన్ మొదలు కోని రాత్రి భోజనం వరకు ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం వండాలని మీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వసతి గృహ ప్రాంగణం మొత్తం కలియ తిరిగారు. కామన్ డైట్ మెనూ పాటించకుండా, ఆహారం నాణ్యతగా లేదని,వంట గది లోపల బయట జిడ్డు జిడ్డుగా ఉన్నందున హాస్టల్ వార్డెన్ నుండి వంట సిబ్బందిపైన కఠిన చర్యలు తీసుకోవాలని డీఈఓ కు ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడారు వసతి గృహంలోని పలు సమస్యల టాయిలెట్స్ క్లీనింగ్, గదులలో మైనర్ రిపేర్లు చేయించాలనీ పలు ఇతరత్ర విషయాలు కలెక్టర్ కి తెలపగా అన్నింటికి సానుకూలంగా స్పందించారు. ఏంఈఓ వస్తాడని మీకు కావలసిన అన్ని నమోదు చేసుకుని అన్ని సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మండలంలోని రామక్కపేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అటెండెన్స్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఓపికగా మెరుగని వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. రోజు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని రోగులకు సూచించారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలి

- చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు
- సిద్దిపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ





**సిద్ధిపేట జనవరి2( సమయం న్యూస్) :** ప్రతి వాహన దారుడు తప్పకుండా రోడ్డు నిబంధనలు పాటించాలని సిద్దిపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద వాహనదారులకు రహదారి భద్రత నిబంధనల పై అవగాహన కల్పించారు. ఈ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ నిబంధనలు పాటించకపోవడంతోనే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో సీటు బెల్టు తప్పకుండా బిగించుకోవాలన్నారు. వాహనాలకు సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లను కలిగి ఉండాలన్నారు. ఈ సందరరేగా సీటు బెల్టు ధరించి వాహనాలు నడుపుతున్న వారికి గులాబీ పువ్వులు ఇచ్చి అభినందనలు తెలిపారు. నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ మాసోత్సవల్లో ఏఎంవిఐ శ్రీకాంత్ రెడ్డి, ఏవో నజీర్, సిబ్బంది ఉన్నారు.



# 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్న కోహ్లీ

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కొత్త ఏడాది(2026) 5 రికార్డులు ఊరిస్తున్నాయి. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్.. కేవలం వన్డే ఫార్మాట్‌తో పాటు ఐపీఎల్ మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. తనకు అచ్చొచ్చిన వన్డే ఫార్మాట్‌లో పాత కోహ్లీలా చెలరిగిన అతను.. సౌతాఫ్రికాపై రెండు శతకాలు, ఒక అజేయ హాఫ్ సెంచరీతో గతేడాదిని ఘనంగా ముగించాడు. అదే జోరును కొత్త ఏడాది లోనూ కొనసాగిస్తే.. 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్నాడు. ఈ ఏడాది మార్చి చివరి వారంలో ప్రారంభమయ్యే ఐపీఎల్ 2026 సీజన్‌లో విరాట్ కోహ్లీ 9వేల పరుగుల మైలు రాయి అందుకోనున్నాడు. ప్రస్తుతం అతను 259 ఇన్నింగ్స్‌ల్లో 8661 పరుగులతో ఉన్నాడు. మరో 339 పరుగులు చేస్తే ఈ రికార్డ్ కోహ్లీ వశం కానుంది. ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్‌గా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు. అంతేకాకుండా ఒక్క ఫ్రాంచైజీ తరఫునే ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా నిలవనున్నాడు. గత మూడు సీజన్లలో 600 ప్లస్ రన్స్ చేసిన కోహ్లీ.. ఈ రికార్డ్ నమోదు చేయడం పెద్ద కష్టమేం కాదు. కోహ్లీ తర్వాత రోహిత్ శర్మ 267 ఇన్నింగ్స్‌ల్లో 7046 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఐపీఎల్‌లో 300 సిక్సర్ల మార్కును చేరుకోవడానికి కోహ్లీ కేవలం 9 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 9 సిక్సర్లు బాదితే.. కోహ్లీ పేరిట ఈ రికార్డ్ నమోదు కానుంది. ఐపీఎల్ చరిత్రలోనే ఈ ఘనత సాధించిన మూడో బ్యాటర్‌గా కోహ్లీ నిలవనున్నాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్(357), రోహిత్ శర్మ(302) విరాట్ కోహ్లీ కంటే ముందున్నాడు. అంతర్జాతీయ వన్డేల్లో 15 వేల పరుగుల మైలురాయికి విరాట్ కోహ్లీ 443 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇప్పటి వరకు కోహ్లీ 296 ఇన్నింగ్స్‌ల్లో 14557 పరుగులు చేశాడు. మరో 443 పరుగులు చేస్తే వన్డేల్లో



అత్యంత వేగంగా 15 వేల పరుగుల మైలు రాయి అందుకున్న ఆటగాడిగా కోహ్లీ నిలుస్తాడు. ఓవరాల్‌గా రెండో ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. సచిన్ టెండూల్కర్ 452 ఇన్నింగ్స్‌ల్లో 18426 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతు న్నాడు. శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సంగక్కర రికార్డ్‌ను బద్దలు కొట్టేందుకు కోహ్లీ 42 పరుగుల దూరంలో నిలిచాడు. మరో 42 పరుగులు చేస్తే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ నిలుస్తాడు. సంగక్కర మూడు ఫార్మాట్లలో కలిసి 28,016 పరుగులు చేయగా.. 623 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ 27,975 రన్స్ చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగే అప్‌కమింగ్ వన్డే సిరీస్‌లో ఈ రికార్డ్ బద్దలయ్యే అవకాశం ఉంది. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా కూడా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 150 హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ రికార్డ్ అందుకోనున్నాడు. ప్రస్తుతం కోహ్లీ 145 అర్ధ శతకాలతో ఉన్నాడు. మరో 5 హాఫ్ సెంచరీలు బాదితే ఈ ఘనత సాధించిన రెండో ప్లేయర్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ 164 అగ్రస్థానంలో ఉన్నాడు. సెంచరీలను కలిపి లెక్కిస్తే కోహ్లీ 229 సార్లు 50ం రన్స్ చేయగా.. సచిన్ టెండూల్కర్ 264 సార్లు 50 ప్లస్ రన్స్ సాధించాడు.

## అర్జున్ అచ్చం తండ్రిలాగే చేస్తాడు

### యోగ్‌రాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు!



టీమిండియా లెజెండరీ బ్యాటర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ గురించి భారత మాజీ క్రికెటర్, యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అర్జున్ టెండూల్కర్‌లో అదుతేమైన బ్యాటింగ్ నైపుణ్యం ఉందని, అతను బౌలింగ్‌పై కంటే బ్యాటింగ్‌పైనే ఎక్కువ ద ృష్టి పెట్టాలని యోగ్‌రాజ్ సూచించారు. అర్జున్ బ్యాటింగ్ శైలిని స్వయంగా సచిన్ టెండూల్కర్‌తో పోల్చడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన యోగ్‌రాజ్ సింగ్, అర్జున్ టెండూల్కర్ కేవలం బౌలర్ మాత్రమే కాదని, అతను ఒక క్వాలిటీ బ్యాటర్ అని కొనియాడారు. “అర్జున్ టెండూల్కర్ అచ్చం తన తండ్రి సచిన్ లాగే బ్యాటింగ్ చేస్తాడు. అతనిలో నాణ్యమైన బ్యాటింగ్ నైపుణ్యాలు ఉన్నాయి. ప్రజలు అతన్ని కేవలం బౌలర్‌గా చూడటం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి అతను బ్యాటింగ్‌పై శ్రద్ధ పెడితే ప్రపంచ స్థాయి బ్యాటర్ అయ్యే అన్ని అర్హతలు ఉన్నాయి” అని యోగ్‌రాజ్ వ్యాఖ్యానించారు. అర్జున్ టెండూల్కర్ సామర్థ్యంపై తనకు పూర్తి నమ్మకం ఉందని యోగ్‌రాజ్ సింగ్ అన్నారు. “అర్జున్‌ను గనుక నా దగ్గరకు పంపిస్తే, కేవలం ఆరు నెలల్లోనే అతనిని ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా తీర్చిదిద్దుతాను. అతని బ్యాటింగ్ పవర్ ఏంటో చాలా మందికి తెలియదు. అతను నాతో కేవలం 12 రోజులు ఉన్నప్పుడు నేను శిక్షణ ఇచ్చాను, ఆ తర్వాతే అతను రంజీ అరంగేట్రంలోనే సెంచరీ బాదాడు. ఆ సెంచరీ అతని బ్యాటింగ్ సత్తాకు నిదర్శనం” అని యోగ్‌రాజ్ గుర్తు చేశారు. అర్జున్ ప్రస్తుతం బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా గుర్తింపు పొందేందుకు ప్రయత్నిస్తున్నాడు. దీనిపై యోగ్‌రాజ్ అసహనం వ్యక్తం చేశారు. “అతను బౌలింగ్ చేస్తూ తన విలువైన సమయాన్ని వ ృథా చేసుకుంటున్నాడు. సచిన్ మరియు యువరాజ్ కలిసి అర్జున్‌ను నా దగ్గరకు పంపినప్పుడు, నేను అతని బ్యాటింగ్ చూసి ఆశ్చర్యపోయాను. ఇంత మంచి బ్యాటర్‌ను ఎందుకు బౌలింగ్‌లో వాడుతున్నారు అనిపించింది. అతను బ్యాటింగ్ ఆల్‌రౌండర్‌గా మారితే టీమ్ ఇండియాకు కూడా పెద్ద ఆస్తి అవుతాడు” అని పేర్కొన్నారు. ప్రస్తుతం అర్జున్ టెండూల్కర్ దేశవాళీ క్రికెట్‌లో గోవా తరఫున ఆడుతూ నిలకడగా రాణించే ప్రయత్నం చేస్తున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ నాటికి తన బ్యాటింగ్ మెరుగుపరుచుకుని, తండ్రి వారసత్వాన్ని ఘనంగా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు. యోగ్‌రాజ్ సింగ్ వంటి కఠినమైన కోచ్ నుండి వచ్చిన ఈ ప్రశంసలు అర్జున్ ఆత్మవిశ్వాసాన్ని పెంచే అవకాశం ఉంది. క్రికెట్ గాడ్ కొడుకుగా ఒత్తిడిని ఎదుర్కొంటున్న అర్జున్, యోగ్‌రాజ్ సింగ్ చెప్పినట్లుగా బ్యాటింగ్‌లో రాణించి మరో ‘టెండూల్కర్’ శకాన్ని పునరావ ృతం చేస్తారో లేదో వేచి చూడాలి.

# కొత్త జెర్సీలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ స్వాగ్

ముంబై ఇండియన్స్ అంటేనే ఒక బ్రాండ్. ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో కూడా అదే దూకుడును ప్రదర్శిస్తోంది. వచ్చే వారం (జనవరి 9) నుంచి ప్రారంభం కానున్న డబ్ల్యూపీఎల్ 2026 కోసం ముంబై ఇండియన్స్ తమ సరికొత్త జెర్సీని విడుదల చేసింది. ఈసారి జెర్సీలో ముంబై నగర వేగాన్ని, సముద్రపు అలల శక్తిని ప్రతిబింబించేలా ప్రత్యేక డిజైన్‌ను రూపొందించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఈ కొత్త డ్రెస్‌లో మైదానంలోకి అడుగుపెట్టేందుకు ఉవ్విళ్లూరుతోంది. ముంబై ఇండియన్స్ తాజాగా విడుదల చేసిన జెర్సీలో ఐకానిక్ బ్లూ అండ్ గోల్డ్ రంగులతో పాటు కోరల్ రంగును కూడా జోడించారు. ఈ డిజైన్‌కు వికెట్ పల్స్ అని పేరు పెట్టారు. ముంబై లోకల్ ట్రైన్ల వేగం, అరేబియా సముద్రపు అలల కదలికల నుంచి ఈ డిజైన్‌ను రూపొందించినట్లు జట్టు యాజమాన్యం తెలిపింది. ఈ జెర్సీ కేవలం ఒక యూనిఫామ్ మాత్రమే కాదని, ముంబై ప్రజల సంకల్పానికి, ముంబై ఇండియన్స్ పోరాట పటిమకు ప్రతీక అని వారు పేర్కొన్నారు. ఈ సీజన్ కోసం జరిగిన మెగా వేలంలో ముంబై ఇండియన్స్ తమ కోర్ టీమ్‌ను నిలబెట్టుకుంది. జట్టులో అత్యంత ఖరీదైన క్రీడాకారిణిగా ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ నాట్ సీవర్-



బ్రంట్ (రూ.3.50 కోట్లు) నిలవగా, న్యూజిలాండ్ స్టార్ అమేలియా కెర్ (రూ.3 కోట్లు) రెండో స్థానంలో ఉంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను రూ.2.50 కోట్లకు రిటైన్ చేసుకున్నారు. వీరితో పాటు సౌతాఫ్రికా స్పీడ్ గన్ షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్ వంటి కీలక ఆటగాళ్లతో ముంబై టీమ్ చాలా బలంగా కనిపిస్తోంది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ అత్యంత విజయవంతమైన జట్టు. 2023లో జరిగిన మొదటి ఎడిషన్‌లోనే ఛాంపియన్‌గా నిలిచిన ముంబై, గత ఏడాది (2025) జరిగిన మూడో ఎడిషన్‌లో కూడా ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి రెండోసారి టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పటివరకు జరిగిన మూడు సీజన్లలో రెండుసార్లు కప్పు కొట్టిన ఏకైక జట్టు ముంబై మాత్రమే. ఇప్పుడు 2026 సీజన్‌లో కూడా టైటిల్ గెలిచి హ్యాట్రిక్ సాధించాలని టీమ్ ప్లాన్ చేస్తోంది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ జనవరి 9న నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ టోర్నమెంట్ మొత్తం రెండు వేదికల్లో (నవీ ముంబై, వడోదర) జరగనుంది. ఫిబ్రవరి 5న వడోదర వేదికగా గ్రాండ్ ఫినాలే నిర్వహించనున్నారు. హర్మన్‌ప్రీత్ నాయకత్వంలోని ఈ జట్టు తన హోమ్ గ్రౌండ్‌లో సిరీస్‌ను ఘనంగా ప్రారంభించాలని భావిస్తోంది.

# ఆగస్టు, సెప్టెంబర్‌లో భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటన

### ధృవీకరించిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు

బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో భారత్‌లో ఆగ్రహ జ్వాలాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ తరహాలోనే బంగ్లాదేశ్‌తో నూ ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు.. భారత పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఆగస్టు సెప్టెంబర్‌లో ఈ పర్యటన ఉంటుందని తెలిపింది. వాస్తవానికి గతేడాదే భారత్.. బంగ్లాదేశ్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ ఆ దేశంలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ సిరీస్‌ను బీసీబీ వాయిదా వేసింది. షేక్ హసీనా నేత ృత్వంలోని ప్రభుత్వ కూలిన తర్వాత బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు చెలరేగిన సంగతి తెలిసిందే. దాంతో గతేడాది ఆగస్టులో జరగాల్సిన భారత్, బంగ్లాదేశ్ సిరీస్‌లు వాయిదా పడ్డాయి. తాజా షెడ్యూల్ ప్రకారం భారత జట్టు ఆగస్టు 28న బంగ్లాదేశ్ చేరుకుంటుంది. ఈ పర్యటనలో బంగ్లాదేశ్‌తో భారత్ మూడు వన్డేలతో పాటు మూడు టీ20ల సిరీస్‌ను ఆడనుంది. బీసీబీ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 1, 3, 6 తేదీల్లో మూడు వన్డేలు, సెప్టెంబర్ 9, 12, 13 తేదీల్లో టీ20 సిరీస్ జరగనుంది. భారత పర్యటనతో పాటు పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌లతో ద్వైపాక్షిక సిరీస్‌ల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. ‘ఈ షెడ్యూల్ బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రికెట్ గొప్ప సీజన్‌ను పునరుద్దరించనుంది. ఇది దేశ అభిమానులకు స్థానికంగా అంతర్జాతీయ క్రికెట్‌ను చూసే అవకాశాన్ని కల్పిస్తుంది. మ్యాచ్ వేదికల వివరాలను త్వరలో ప్రకటిస్తాం.’ అని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తమ ప్రకటనలో పేర్కొంది. అయితే భారత బంగ్లా పర్యటన కూడా రద్దయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం బంగ్లాదేశ్‌పై భారత పౌరులు ఆగ్రహంగా ఉన్నారు.

## బంగ్లాదేశ్ ఆటగాళ్ల నిషేధంపై ఎలాంటి మార్గనిర్దేశకాలు రాలేదు

### మీడియాకు వెల్లడించిన బీసీసీఐ అధికారి

బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడుల నేపథ్యంలో ఆ దేశ ఆటగాళ్లను ఐపీఎల్‌లో ఆడనివ్వొద్దంటూ కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఇటీవల మధ్యప్రదేశ్?కు చెందిన సాధువులు సైతం హెచ్చరికలు చేశారు. బంగ్లా ప్లేయర్లను ఐపీఎల్‌లో అనుమతిస్తే, పిచ్‌లు ధ్వంసం చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ దీనిపై స్పందించింది. బంగ్లాదేశ్ ఆటగాళ్లను ఐపీఎల్‌లో ఆడకుండా నిషేధం విధించడంపై తమకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గనిర్దేశకాలు రాలేదని బీసీసీఐ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ఇది తమ చేతుల్లో లేని వ్యవహారమని, అందుకే దీనిపై ఇంతకుమించి మాట్లాడటానికి ఏమీ లేదని వెల్లడించారు. కాగా, ఈసారి ఐపీఎల్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన ప్లేయర్ ముస్తాఫిజుర్ ఒక్కడే ఆడే ఛాన్స్ ఉంది. ఇటీవల ముగిసిన మినీ వేలంలో ముస్తాఫిజుర్?ను కోల్?కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ రూ.9.2 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది.

# ఆసీస్ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా రిటైర్మెంట్

ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు ప్రకటించాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదో టెస్టు మ్యాచే తన చివరిదని 39 ఏళ్ల ఖవాజా వెల్లడించాడు. 2011లో ఆస్ట్రేలియా టెస్టు జట్టుకు ఎంపికైన ఖవాజా తన కెరీర్‌లో 87 టెస్టులు, 40 వన్డేలు, 9 టీ20ల్లో మొత్తం 8001 పరుగులు చేశాడు. టెస్టుల్లో 16 శతకాలు చేశాడు. ఇదిలా ఉండగా ఈ నెల 4న సిడ్నీ వేదికగా చివరి టెస్టు ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఉస్మాన్ ఖవాజా క్రికెట్ కెరీర్‌లో తాను ఎదుర్కొన్న జాతి వివక్ష గురించి వివరించాడు. తాను నల్లజాతి క్రికెటర్?నని, ఆస్ట్రేలియా తరఫున క్రికెట్ ఆడలేనని చాలా మంది అన్నారని ఖవాజా తెలిపాడు. కానీ తాను దాన్ని సాధించి చూపించానని, అది తనకెంతో ఆనందాన్ని తెచ్చిపెట్టిందన్నాడు. అందుకు తనకు చాలా గర్వంగా కూడా ఉందని పేర్కొన్నాడు. మరోవైపు జట్టులోని కొంతమంది సభ్యులు, మీడియా వారు తనతో వివక్షపూరితంగా వ్యవహరించేవారని ఉస్మాన్ ఖవాజా చెప్పాడు. జట్టులోని ఇతర ఆటగాళ్లు గాయపడితే వారిని అయ్యో పాపం అనేవారని, వారి పట్ల సానుభూతి చూపించేవారని ఉస్మాన్ తెలిపాడు. కానీ తన విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉండేదన్నాడు. తాను గాయపడితే తనదే తప్పన్నట్లుగా భావించేవారని పేర్కొన్నాడు. అంతేకాదు తనకు వెన్నునొప్పి వచ్చిన సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నానని చెప్పాడు. అయితే ఈ విషయాల్లో తాను ఎక్కువ బాధను అనుభవించానని ఉస్మాన్ ఖవాజా తెలిపాడు. ఇతర క్రికెటర్లు తప్ప తాగి గాయపడినా వారిని ఒక్క మాట కూడా అనేవారు కాదని, అదే తన విషయంలో వేరే విధంగా ప్రవర్తించేవారని అన్నారు. మరోవైపు క్రికెట్?పై తనకున్న అంకితభావం, నిబద్ధతను శంకించారని, తన సన్నద్ధతను ప్రశ్నించారని ఉస్మాన్? వాపోయాడు. తాను ఎప్పుడూ కొంచెం భిన్నంగానే ఉన్నానని, ఇప్పటివరకు కూడా అలాగే ఉన్నానని ఖవాజా అన్నాడు. అదే విధంగా తాను కలర్ ఫుల్ క్రికెటర్‌నని చెప్పాడు. ఆస్ట్రేలియన్ క్రికెట్ జట్టు తనకు గర్వకారణం, ఆనందదాయకమని చెప్పాడు. క్రికెట్ వెలుపలి సమస్యల గురించి మాట్లాడటం తనను బహిర్గతం చేస్తుందని చెప్పాడు. పాకిస్థాన్‌లో జన్మించిన ఉస్మాన్ ఖవాజా ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించిన మొదటి ముస్లిం క్రికెటర్‌గా నిలిచాడు. క్రమంగా జాతీయ జట్టులో ప్రధాన ఆటగాడిగా మారాడు. అలా అతని క్రికెట్ కెరీర్ చాలా అరుదుగా సరళంగా సాగింది. మొదట కెరీర్ ప్రారంభంలో జట్టుకు ఎంపిక విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఆ తర్వాత మెల్లమెల్లగా ఓపెనర్‌గా స్థానం దక్కించుకున్నాడు. 2023లో ఆస్ట్రేలియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ విజేత జట్టులో భాగమయ్యాడు. ప్రస్తుతం జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో, స్టీవ్? స్మిత్ జట్టుకు దూరమై మళ్లీ వచ్చాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో 82 పరుగులు చేశాడు. అంతేకాదు 2025లో అతడు 18 ఇన్నింగ్స్‌ల్లో 614 పరుగులు చేశాడు. ఆ సంవత్సరం ప్రారంభంలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఉస్మాన్ ఖవాజా 232 పరుగులు చేశాడు.



ఇదిలా ఉండగా ఖవాజా తన కెరీర్‌లో ఇప్పటివరకు 87 టెస్టులు, 40 వన్డేలు, 9 టీ20లు ఆడాడు. మొత్తంగా 8,001 అంతర్జాతీయ పరుగులు చేశాడు. అంతకుముందు, ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా యాషెస్ సిరీస్‌లో భాగంగా త్వరలో జరగనున్న అయిదో టెస్ట్ మ్యాచ్ తర్వాత రిటైరవుతాడని ఆసీస్ మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ అన్నాడు.




## ప్యారడైజ్ నుంచి జడల్ జమానా లుక్ విడుదల

'దసరా' విజయం తర్వాత కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'ది ప్యారడైజ్'. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మోహన్‌బాబు ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి కొత్త ఏడాది సందర్భంగా ఓ కొత్త లుక్‌ను విడుదల చేశారు. 'జడల్ జమానా' అంటూ వచ్చిన ఆ ప్రచార చిత్రంలో నాని యాక్షన్ లుక్‌లో ఆకట్టుకునేలా కనిపించారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ సినిమా మార్చి 26న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# విశ్వక్ సేన్ కొత్త మూవీ లెగసీ

టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరో విలక్షణమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'లెగసీ'. ప్యూర్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. పాలిటిక్స్ ఈజ్ పర్సనల్ అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. టీజర్ ప్రారంభం నుండి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ముఖ్యంగా విశ్వక్ సేన్ చెప్పిన డైలాగులు పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి: రాజకీయమంటే పులిమీద సవారీ లాంటిదంటారు.. ఆ పులి మీద నాయకుడు ఒక్కడే కూర్చోవాలా? ఆ కుటుంబం మొత్తం కూర్చోవాలా?దిస్ ఈజ్ యాన్ ఇంటర్నల్ వార్ ఫర్ రియల్ లెగసీ ఈ డైలాగ్స్ చూస్తుంటే, అధికారం కోసం ఒకే కుటుంబంలో జరిగే అంతర్గత పోరు, వారసత్వ రాజకీయాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని స్పష్టమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా విశ్వక్ సేన్ ఈ సినిమాలో ఒక సీరియస్ పొలిటీషియన్ పాత్రలో కనిపిస్తుండటం విశేషం. ఈ చిత్రానికి సాయికిరణ్ రెడ్డి దైడా దర్శకత్వం వహిస్తున్నారు. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ సినిమాలో ఏక్తా రాథోడ్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, సచిన్ ఖేడ్కర్, మురళీ మోహన్, కేకే మేనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కలాహి మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమటి, సాయికిరణ్ రెడ్డి దైడా నిర్మిస్తున్నారు.








## టైగర్ ష్రాఫ్‌తో జతకట్టనున్న కృతిశెట్టి

అందాల తార కృతి శెట్టి.. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. హిందీ యాక్షన్ హీరో టైగర్ ష్రాఫ్‌తో దర్శకుడు మిలాప్ జవేరి ఓ చిత్రం కోసం చేతులు కలిపినట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఇందులో కథానాయికగా కృతి శెట్టిని ఎంపిక చేసిందట చిత్రబృందం. 'ప్రముఖ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ దీన్ని భారీ బ్జడెట్‌తో రూపొందించాలని నిర్ణయించుకుంది. జనవరిలో ముంబయిలో చిత్రీకరణ ప్రారంభం కానున్న ఈ సినిమాలో టైగర్ సరసన నటించడానికి కృతి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇదే ఆమెకు తొలి హిందీ చిత్రం కావడం విశేషం. యాక్షన్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ'ని కృతి సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', 'వా వాతియార్' విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.



## 4న మన శంకరవరప్రసాద్ ట్రైలర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## సంయుక్త మీనన్ ..ది బ్లాక్ గోల్డ్

ది బ్లాక్ గోల్డ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది సంయుక్తా మేనన్. ఇది ఆమె చేస్తున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం. యోగేశ్ కేఎంసీ తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. మురళీ శర్మ, రావు రమేశ్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ వేసవిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ విషయాన్ని కొత్త ఏడాది సందర్భంగా గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. 'ఊహించని మలుపులతో సాగే సరికొత్త కథతో.. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా అందర్నీ అలరించేలా ఉండనుంది. సంయుక్త దీంట్లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే 75శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో 15రోజుల చిత్రీకరణెళి మిగిలి ఉంది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సామ్ సీఎస్, ఛాయాగ్రహణం: ఎ వసంత్.


Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

## ప్రభుత్వ అధికారిక చిహ్నం రాజముద్రతోనే
# కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ

**గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డులు చిందరవందర**

**రెవెన్యూ రికార్డులను సరిచేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే**

**పాస్ పుస్తకాల పంపిణీలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు**





**నర్సీపట్నం:** రైతుల భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలు ఉండకూడదని, ప్రభుత్వ అధికారిక చిహ్నమైన 'రాజముద్ర'తోనే ఇకపై పాస్ పుస్తకాలు జారీ చేస్తామని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. శుక్రవారం పెదబొడ్డేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో స్పీకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ,గత ఐదేళ్లలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, ఇష్టారాజ్యంగా పాస్ పుస్తకాలు ముద్రించి రైతులను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. తాతల తండ్రుల నాటి నుంచి వస్తున్న రైతుల భూములకు, పాలకుల ఫోటోలు ముద్రించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ విధానానికి స్వస్తి పలుకుతూ, కూటమి ప్రభుత్వం కేవలం 'రాజముద్ర' తో కూడిన పుస్తకాలను తీసుకువచ్చిందని తెలిపారు. కొత్తగా ఇస్తున్న పాస్ పుస్తకాలలో అధునాతన టెక్నాలజీని ఉపయోగించామని స్పీకర్ తెలిపారు. ప్రతి పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ ఉంటుందని, స్మార్ట్ ఫోన్ ద్వారా ఈ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని వివరించారు. దీనివల్ల రికార్డుల ట్యాంపరింగ్, ఒకరి భూమిని మరొకరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం వంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో భూ రీ-సర్వే కార్యక్రమం జరుగుతోందని, తప్పులన్నీ సరిదిద్ది రైతులకు న్యాయం చేస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు. నర్సీపట్నంలో ఈ ఒక్కరోజే 16,209 పుస్తకాలు సిద్ధం చేశామని, ఇకపై రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సచివాలయాల ద్వారా వారి గ్రామాలకే వచ్చి పాస్ పుస్తకాలు అందజేస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, జడ్పిటిసి రమణమ్మ, ఆర్డీవో వి.వి. రమణ, నాలుగు మండలాల తహసీల్దార్లు, ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# రామానగరం క్లబ్ రోడ్లో కష్టాలు తీరినట్లే!

**బీటీ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు**

**హైవే అనుసంధాన రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ**




**చల్లపల్లి:** మండల పరిధిలోని రామానగరంలో చెరువు పక్కన ప్రధాన రహదారి(క్లబ్ రోడ్) సమస్యకు పరిష్కారం లభించింది. మూడు దశాబ్దాలుగా ప్రజల చిరకాల కోరిక బీటీ రహదారి నిర్మాణం త్వరలో సాకారం కానుంది. పల్లెపండుగ 20 కార్యక్రమం ద్వారా ఉపాధి పథకం నిధులు రూ.45లక్షలు మంజూరు చేశారు. ఈమేరకు, నియోజకవర్గ శాసనసభ్యులు డా.మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం ఉదయం భూమిపూజ చేశారు. రహదారి నిర్మాణానికి నిధులు మ ంజూరు చేసినందుకు క్లబ్ రోడ్డులోని పాఠశాలల విద్యార్థులు, నివాసితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నియోజకవర్గంలో పల్లెపండుగ 2.0 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామసీమల అభ్యున్నతికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. పల్లెపండుగ మొదటి విడతలో ఉపాధి పథకం నిధులు రూ.31 కోట్లతో నియోజకవర్గంలో 50 కిలోమీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మించామనీ, తాజాగా చేపట్టిన పల్లెపండుగ -2 కార్యక్రమం ద్వారా ఉపాధి నిధులు రూ.1.90కోట్లతో ఆరు తారు రోడ్లు నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రానికి విడుదల అయిన సాస్కి నిధుల నుంచి నియోజకవర్గానికి మంజూరుచేసిన రూ.14.57 కోట్లతో మరో ఆరు తారు రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ప్రధాన రహదారుల నిర్మాణం విస్మరించిన నిర్లక్ష్య ఫలితంగా ధ్వంసమైన అన్ని రహదారులను కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. సుదీర్ఘకాలంగా రహదారి అభివృద్ధి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. రెండు పాఠశాలల విద్యార్థులు, నివాసితులు ఇటీవల జరిగిన ప్రజా దర్బార్ ఎమ్మెల్యేకు వినతిచేయగా, రహదారి సమస్య తన దృష్టిలో ఉందనీ, అతిత్వరలో సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని వారికి హామీఇచ్చిన ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నిలుపుకుని కొద్దిరోజుల్లోనే నిధుల మంజూరుకు కృషిచేసి శంఖుస్థాపన చేయటం పట్ల గ్రామస్థులు సంతోషం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. అనంతరం లక్ష్మీపురంలో పాడిరైతు కనకమేడల రంగారావు ఉపాధి నిధులతో నిర్మించుకున్న గోకులం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు మోర్ల రాంబాబు, పిట్టి వెంకటేశ్వరమ్మ, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, స్వఛ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, సొసైటీ చైర్మన్లు యార్లగడ్డ సోమశేఖరప్రసాద్ (లంకబాబు), బొందలపాటి వీరబాబు, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, షేక్ నబీఘోరి, సూదాని నందగోపాల్, గౌరిపర్తి సుబ్బారావు, అడపా రవి, ఎంపీడీవో ఆనందకుమారి, పీఆర్ డీఈ పగడాల సురేష్ బాబు, ఏఈ బొప్పన శ్రీనివాసరావు, కార్యదర్శి శైలజ, ఏపీవో రాజ్ కుమార్, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తలకు ఘన సన్మానం



**నాయుడుపేట:** పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన పరిపాలన కార్యకర్తల అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొల్లాపూర్ సుదీప్, వారి స్నేహితులు కూటమి ప్రభుత్వం గెలుపొందడానికి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా తెలియపరిచారు. గత ప్రభుత్వం వీరిని ఎన్నో ఇబ్బందులు పెట్టినప్పటికీ ఆ ఇబ్బందులకు భయపడకుండా క్షేత్రస్థాయి నుంచి గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసే విధముగా అవగాహన కల్పించడం జరిగింది. కూటమి ప్రభుత్వం గెలుపొందడానికి ఎంతో సహాయ సహకారాలు అందించారని తెలిపారు. సుదీప్ వలె ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి కూటమి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఆమె పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి, వారి గుర్తింపునకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి ఉండి, ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త అభినందనీయుడని అన్నారు. సుపరిపాలన అందించడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకం అన్నారు. అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో తగిన గుర్తింపు, ప్రోత్సాహం ఉంటుందన్నారు. కార్యకర్తల కష్టాన్ని గుర్తించి గౌరవించడం మన బాధ్యత అని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో కార్యకర్తలు భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన 32 మంది కార్యకర్తలకు శాలువాలు కప్పి సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన ఏపీ జట్టుకు స్పీకర్ అయ్యన్న అభినందనలు



**నర్సీపట్నం:** హర్యానాలో ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున ఎంపికైన జట్టును రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు హృదయపూర్వకంగా అభినందించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంపికైన 36 మంది యువ క్రీడాకారులు ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు అంకితభావంతో పోటీలు ఎదుర్కొని, అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని స్పీకర్ ఆకాంక్షించారు. క్రమశిక్షణ, కఠిన సాధన, ఆత్మవిశ్వాసమే క్రీడాకారుల విజయానికి మూలమని ఆయన సూచించారు. క్రీడాకారుల ప్రయాణం, ఇతర ఖర్చుల నిమిత్తం దాతలు ముందుకు రావడం అభినందనీయమని స్పీకర్ పేర్కొన్నారు. కృష్ణదేవిపేట జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం రూ.35 వేలు, అనకాపల్లికి చెందిన ప్రముఖ విద్యాసంస్థల అధినేత దాడి రత్నాకర్ రూ.50,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ మొత్తాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. జాతీయ స్థాయిలో విజయం సాధించి తిరిగి వచ్చే క్రీడాకారులను ఘనంగా సన్మానిస్తామని స్పీకర్ భరోసా ఇచ్చారు. యువత క్రీడలను వృత్తిగా ఎంచుకొని రాష్ట్రానికి, దేశానికి గౌరవం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం యువ క్రీడాకారులకు ప్రేరణగా నిలిచి, భవిష్యత్తులో మరింత మంది ప్రతిభావంతులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా దోహదపడుతుందని క్రీడాభిమానులు, దాతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్సై వై.తారకేశ్వరరావు, ఏ.ఎల్ పురం జిల్లా పరిషత్ హైస్కూల్, శ్రీ అల్లూరి సీతారామరాజు పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు పోతల శ్రీరామ్మూర్తి, చింతల ప్రకాష్, డి.వి సత్యనారాయణ, ఎల్. అర్జున్ రావు, సి.హెచ్.బి. రామచంద్రమూర్తి, మదీనా, ఎం.ఎస్.కె రామచంద్రమూర్తి, కె.కన్నబాబు, ఎల్.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా
## ఆర్టీసీ డిపోలో అవగాహన సదస్సు



**నర్సీపట్నం:** జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజ్‌లో రహదారి భద్రతపై శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్.ఐ. జె.రమేష్ హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి డిపో మేనేజర్ ఎం.ఎస్.ఎస్. ధీరజ్ మాట్లాడుతూ, గతంలో రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించేవారని, అయితే ప్రజల్లో భద్రతపై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ సంవత్సరం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం సైనికులు రేయింబవళ్లు శ్రమిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నట్లే, ఆర్టీసీ డ్రైవర్లు కూడా ప్రయాణికుల భద్రతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రయాణికులు భద్రత దృష్ట్యా ఆర్టీసీ బస్సులను విశ్వసిస్తూ ప్రయాణిస్తున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా డ్రైవర్లు జాగ్రత్తగా, క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రయాణికుల ఆదరాభిమానాలు పొందవచ్చని డిపో మేనేజర్ అన్నారు. ముఖ్య అతిథి ఎస్ఐ జె. రమేష్ మాట్లాడుతూ, డ్రైవర్ సోదరులు డ్రైవింగ్‌లో మెలకువలు పాటిస్తూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. బయట అత్యాధునిక బస్సులు ఎన్ని ఉన్నప్పటికీ ప్రజలు భద్రత, విశ్వాసంతో ఆర్టీసీ బస్సుల సేవలనే ఎంచుకుంటున్నారని తెలిపారు. ప్రయాణికుల నమ్మకాన్ని మరింత బలోపేతం చేసేలా ప్రమాద రహిత సేవలు అందించి సంస్థకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎస్సై కోరారు. ఈ సమావేశంలో డ్రైవర్ సోదరులు, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన కన్నుమూత



**పాయకరావుపేట:** మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన (63) శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ప్రస్తుతం అక్కయ్యపాలెంలో నివసిస్తున్న ఆమె గత కొంతకాలంగా అస్వస్థతగా ఉండడంతో నగరంలోని కేర్ ఆసుపత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం తుదిశ్వాస విడిచారు. ప్రారంభంలో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించిన సుమన ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. గంటెల సుమన 1983లో జరిగిన ఏపీ శాసనసభ ఎన్నికల్లో పాయకరావుపేట నుండి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరపున 1989, 1994, 1999 ఎన్నికలలో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. 2004లో జరిగిన ఎన్నికలలో ఆమె కాంగ్రెస్ పార్టీని వీడి అదే నియోజవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూశారు. సుమన పార్థివదేహాన్ని అక్కయ్యపాలెంలోని ప్రియదర్శిని ఓల్డ్ ఏజ్ హోమ్ లో ప్రజల సందర్శనార్థం ఉంచటం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే




**నాయుడుపేట:** ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి, పాలనను నేరుగా ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో మున్సిపల్ కార్యాలయంలో ప్రజా దర్బార్ (పిజిఆర్ఎస్) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ హాజరై, ప్రజల నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మొత్తం 48 అర్జీలు స్వీకరించగా, వాటిని విభాగాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, నేరుగా తమ సమస్యలను వినిపించుకునే అవకాశం కల్పించేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్‌లో నమోదు చేసి, నిరీ□త గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారులందరికీ న్యాయం జరిగేలా తాను స్వయంగా పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఫాజులుల్ల, తహశీల్దార్ రాజేంద్ర, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైకోర్టు అడ్వకేట్ దేవవరపు రాంబాబు ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ కిట్స్ పంపిణీ



**పాయకరావుపేట:** మండలంలోని పాల్తేరు గ్రామంలో శుక్రవారం స్థానిక యువతకు క్రికెట్ కిట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది . హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా పాల్తేరు, అంకంపేట గ్రామాలకు చెందిన యువకులకు ఈ సహాయాన్ని అందజేశారు. యువకులు క్రీడలలో రాణించి శారీరిక, మానసిక వికాసాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దేవవరపు లోవరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ నాయకుడు అప్పలరాజు (బుజ్జి) పుట్టినరోజు వేడుకలు



**పాయకరావుపేట:** మండలంలోని పెంటకోటలో శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గేదెల చిన్న అప్పలరాజు (బుజ్జి) పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో బర్త్ డే కేక్ కట్ చేసి బుజ్జికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు (దొంగబాబు), సర్పంచ్ చేపల తాతాజీ, పంచాయతీ వార్డు సభ్యులు సూదుల గోపి, గేదెల మర్నియ్య, పార్టీ నాయకులు బోలిశెట్టి శ్రీను, నల్లబిల్లి సత్యనారాయణ, చేపల పెదబ్బాయి, చేపల అప్పలరాజు, చేపల ప్రసాద్, దొంగ దేవుడు, రాకాతి సూరి, నల్లమాటి అర్జున్, మైలి రాంబాబు, గేదెల చిన్న, కొవిరి బంగారయ్య, గేదెల తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల వేగవంత పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్

**విజయవాడ:** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రెవెన్యూ ఫిర్యాదులను వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు ఈ క్లినిక్‌లు అందుబాటులో ఉంటాయన్నారు. తహశీల్దార్లు, ఆర్డీవోలు, రెవెన్యూ అధికారులు గ్రామాలకు సంబంధించిన అన్ని రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రిసెప్షన్, రిజిస్ట్రేషన్ కౌంటర్‌లో సరైన విధంగా అర్జీల నమోదు, రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అర్జీదారులు సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన పత్రాలను ఇవ్వాల్సిందిగా పిటిషనర్‌కు మార్గనిర్దేశం చేయాలన్నారు. తర్వాత విచారణ సిబ్బంది టేబుల్ వద్దకు వెళ్లాల్సిందిగా అర్జీదారునికి సూచించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి సానుభూతితో పాటు స్పష్టత, పారదర్శకత అధికారులకు అవసరమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# ఆవకాయకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఉత్సవాల సందర్శకుల భద్రతపై ప్రత్యేక దృష్టి**
**సమన్వయ శాఖల ఆధ్వర్యంలో సౌకర్యాల కల్పన**
**ఉత్సవాల సన్నద్ధత సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ:** ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆవకాయ్.. సినిమా, సంస్కృతి, సాహిత్య అమరావతి ఉత్సవాలకు సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ఆవకాయ్ ఉత్సవాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, టీమ్‌వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్‌తో కలిసి రెవెన్యూ, వీఎంసీ, పోలీస్, పర్యాటకం, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులతో సన్నద్ధతా సమావేశం నిర్వహించారు. పున్నమిఘాట్, భవానీ ద్వీపంలో జరిగే కార్యక్రమాలు, సందర్శకుల ఉచిత రిజిస్ట్రేషన్, సీటింగ్ అరేంజ్‌మెంట్, సందర్శకుల భద్రత, ట్రాఫిక్ ప్రణాళిక, వేదికల వద్ద ఏర్పాట్లు తదితరాలపై చర్చించారు. 8వ తేదీ సాయంత్రం ఉత్సవాల ప్రారంభోత్స ఊరేగింపు మొదలు 10వ తేదీ సాయంత్రం జావేద్ అలీ సంగీత కచేరీ వరకు వివిధ కార్యక్రమాల షెడ్యూల్‌ను పరిశీలించి.. చేస్తున్న, చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. గౌరవ ముఖ్యమంత్రితో పాటు ప్రముఖుల సందర్శన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపైనా సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అమరావతిని సాంస్కృతిక సాహితీ రాజధానిగా తీర్చిదిద్దేందుకు సినిమా, సంస్కృతి, సాహిత్య వైభవాన్ని ఒకేవేదికపైకి తెచ్చే గొప్ప ఉత్సవాలు ఇవని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వ సంపదకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పారిశుద్ధ్య ప్రణాళిక, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటుకు వీఎంసీ దృష్టిసారించాలన్నారు. సందర్శకుల భద్రత, బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్‌పై పోలీసు శాఖ దృష్టిపెట్టాలన్నారు. సూచికల బోర్డులను సరైన విధంగా ఏర్పాటు చేయాలన్నారు. వైద్య శిబిరాల ఏర్పాటుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీసీపీ షేక్ షెరీన్ బేగం, అడిషనల్ డీసీపీ జి.రామకృష్ణ, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఏడీసీ డా. డి.చంద్రశేఖర్, పాల్గొన్నారు.

# భూ యాజమాన్య వ్యవస్థలో సరికొత్త మైలురాయి

- ఆధునిక సాంకేతికత, రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు
- కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ
- రైతుల తరఫున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**కంచికచర్ల:** దేశానికే ఆదర్శంగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య వ్యవస్థను మరింత పారదర్శకంగా, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా తీర్చిదిద్దుతోందని.. ఆధునిక సాంకేతికత అనుసంధానంతో భూమి యాజమాన్య హక్కు పత్రం, పట్టాదారు పుస్తకాలను రాజముద్రతో అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కంచికచెర్ల మండలం, పెండ్యాలలో జరిగిన రెవెన్యూ గ్రామసభలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. భూ యజమానులకు హక్కు పత్రం, పట్టాదారు పుస్తకాలను ఈ-కేవైసీతో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భూ రికార్డుల డిజిటలైజేషన్, సాంకేతిక ఆధునికీకరణ డేటా ద్వారా భూ సంబంధిత వివాదాలకు చెక్‌పెట్టడంతో పాటు రైతులకు వేగవంతమైన సేవలు అందనున్నాయని వివరించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు సరికొత్త పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. రోవర్లు వంటి ఆధునిక సాంకేతిక పరికరాలతో సర్వే జరగ్గా.. శాటిలైట్ టెక్నాలజీ, జియో కోడ్స్ అనుసంధానంతో రాజముద్రతో సరికొత్త పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి, ప్రభుత్వానికి భూ యజమానుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. భూ సంబంధ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, గ్రామాలను భూ వివాద రహితంగా మార్చేందుకు ఈ పాసుపుస్తకాలు దోహదం చేస్తాయని.. హద్దులను మార్చేయడం వంటి మోసాలు కుదరవని స్పష్టం చేశారు. వరదలు వంటి విపత్తులు వచ్చినా అత్యంత కచ్చితత్వంతో మన భూములు, మన హద్దులు భద్రంగా ఉంటాయని వివరించారు. కొత్త ఏడాదిలో ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందం కలిగిస్తోందన్నారు. భూ సమాచారం డేటా సెంటర్‌లో భద్రంగా ఉంటుందని.. ఈ డేటాతో రైతులు సత్వర సేవలు పొందేందుకు వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న పెండ్యాల గ్రామాన్ని మరింత ప్రగతి దిశగా నడిపించేందుకు సమష్టిగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. జిల్లా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయాలను పెంచేందుకు చేస్తున్న కృషిలో భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా గ్రామంలో 33 శాతానికి పైగా హరిత విస్తీర్ణం పెంపునకు కూడా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి వై.మోహన్‌రావు, నందిగామ ఆర్డీవో కె.బాలకృష, గ్రామ సర్పంచ్ షబ్బీర్ పాషా, తహశీల్దార్ నరసింహారావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, గ్రామ పెద్ద అలీ పాషా, రైతులు పాల్గొన్నారు.

# చదువుల సిరితో కుటుంబానికి కొత్త వెలుగు

## పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**నందిగామ:** బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగడం ద్వారా కుటుంబంలో కొత్త వెలుగులు నింపొచ్చని.. డా. బీఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం, కల్పనాచావ్లా వంటి గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విద్యార్థులతో అన్నారు.

కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి శుక్రవారం కంచికచర్ల మండలం, పెండ్యాల జెడ్పీ ఉన్నతపాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షల సన్నద్ధత స్థితిగతులను పరిశీలించారు. మార్చి 16 నుంచి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరుతెన్నులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని.. వారి శ్రమకు తగిన ఫలితాన్ని ఇచ్చేందుకు కష్టపడి, ఇష్టపడి చదవాలన్నారు. బాగా చదువుకొని ఎదిగితే కుటుంబంతో పాటు గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఆ సర్టిఫికెట్‌ను తల్లిదండ్రుల చేతిలో పెట్టాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలనతో చదువుపై దృష్టి సారించాలని, పదో తరగతి పరీక్షలు జీవితంలో కీలక మలుపన్న విషయాన్ని విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థుల ఉన్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రత్యేక తరగతులు, స్లిప్ టెస్టులు, ఇంటరాక్టివ్ సెషన్స్ వంటి వాటిని ఉపయోగించుకొని షైనింగ్ స్టార్స్‌గా ఎదగాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.